
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 07, ఏప్రిల్ 2025 16 పేజీలు







# కల్యాణం.. కమనీయం

## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలు, పట్టణాల్లో జరిగిన కల్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు చేపట్టారు. పలు చోట్ల మహిళా భక్తులు గోటి తలంబ్రాలు తయారు చేశారు. గోటి తలంబ్రాలతో కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ ఏడాది ఎన్నడూ లేనివిధంగా గోటి తలంబ్రాలు తయారు చేయటం పసుపు కుట్టడం కల్యాణానికి ముందు రోజు స్వామివారికి సమర్పించే పూలదండలు పసుపు కుంకుమ తదితర వస్తువులను ఊరేగించి ఆలయానికి చేర్చారు. వేసవికాలం కావడంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీటితో పాటు చల్లని మజ్జిగ అందించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వివరాలు లోపలి పేజీల్లో..

# ఆందోళనలో.. అన్నదాత

- జాడలేని కొనుగోలు కేంద్రాలు
- ముమ్మరంగా వరి కోతలు
- కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు
- గతంలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు తరలిస్తున్న ధాన్యం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లాలో యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. వాతావరణంలో మార్పుతో అకాల వర్షాలు అక్కడక్కడ కురుస్తుండడంతో రైతులు తొందర పడుతున్నారు. ధాన్యాన్ని త్వరగా కేంద్రాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాలో ఇప్పటికీ ఎక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. గతంలో ఏర్పాటు చేసిన కేంద్రాలకే రైతులు ధాన్యాన్ని తరలిస్తున్నప్పటికీ కొనుగోలు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకరోజు మబ్బులు పడుతుంది. మరో రోజు ఎండ తీవ్రంగా ఉంటుంది.




2 లో..

# అక్రమాలకు.. ఆయనే సూత్రధారి

- అవినీతికి కొమ్ము కాస్తున్న అధికారి
- నేతల అండదండలతో ఆయన పెడదారి
- రూ.లక్షలు దుర్వినియోగం అవుతున్నా ప్రశ్నించే వారేరి
- అక్రమార్కుల మెడకు బిగుస్తున్న ఉచ్చు

భువనగిరి, ప్రభాతవార్త

సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలకు శ్రీకారం చుడుతుంటే సహకార చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకుని జిల్లా సహకార శాఖలోని ఓ అధికారి సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలు అందించేందుకు అడుగులు




2 లో..

# ఆందోళనలో అన్నదాత

(మొదటి పేజీ తరువాయి..)

వాతావరణము ఎప్పుడు ఎలా ఉంటుందో అర్థం కాకపోవడంతో రైతులు యంత్రాలను వినియోగించి త్వరగా యాసంగి వ్యవసాయ పనులను పూర్తిచేసుకుని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. అధికారులు మాత్రం నేటికీ జిల్లాలో ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదు. అకాల వర్షాలు కురుస్తుండడంతో కొందరు రైతులు వరి కోతలు ప్రారంభించడం లేదు. వర్షాలకు తడిస్తే రంగు మారి మద్దతు ధర లభించదని దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు వేచి చూస్తున్నారు. ఇప్పటికే చాలామంది రైతులు వ్యవసాయ బోర్లు, బావుల కింద వరి కోతలు పూర్తి చేశారు. ఎక్కడ చూసినా రహదారుల పక్కన ధాన్యపురాసులే దర్శనమిస్తున్నాయి. రహదారులే కల్లాలుగా మారాయి. కాంటాలు కూడా రహదారులపైనే వేస్తూ లోడ్ చేస్తున్నారు. వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేస్తే అధికారులకు ఇబ్బంది ఉండదు. జాప్యం చేస్తే ఒకేసారి పెద్ద మొత్తంలో ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తే కొనుగోలు చేసుకోవడం కూడా సంబంధిత అధికారులకు తలనొప్పిగా తయారవు తుంది. ఈపాటికి కొనుగోలు కేంద్రాలను ప్రారం భిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ మేరకు అధికారులు జిల్లాలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు యాసంగిలో ధాన్యం కొనుగోలుకు ప్రారంభించాలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో 286 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని నిర్ణయించారు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. 486 గ్రామాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 4,73,739 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. 286 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. 12 లక్షల మెట్రిక్



టన్నుల దాన్యము దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. అన్ని మంచిగానే ఉన్నా కేంద్రాలు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. అంతేకాకుండా సన్న రకం దాన్యం క్వింటా కొనుగోలు చేస్తే 500 రూపాయలు బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దొడ్డు వడ్లకు సన్న వడ్లకు వేరువేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కార్యాచరణ రూపొందించారు. ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో 119 దొడ్డు ధాన్యం కొనుగోలు చేసుకునేందుకు 18 సన్నధాన్యం కొనుగోలు చేసుకునేందుకు నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యం కొనుగోలుకు 73 కేంద్రాలు సన్న ధాన్యం కొనుగోలుకు 54 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెప్మా ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యం కొనుగోలుకు 11 కేంద్రాలు సన్నాలు కొనుగోలుకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యానికి 9 కేంద్రాలు సన్నాలు కొనుగోలుకు ఒక కేంద్రము ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా దొడ్డు ధాన్యం కొనుగోలుకు 212 కేంద్రాలు సన్నాలు కొనుగోలుకు 74 కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అధికారులు మాత్రం కేంద్రాలు ప్రారంభిం చకపోవడంతో రైతులు గతంలో ఉన్న కేంద్రాలకు వారం పది రోజులుగా ధాన్యాన్ని తరలిస్తున్నారు. ధాన్యం కొనుగోలుకు ముఖ్యంగా మిల్లుల కేటాయింపు రవాణా ప్రధానంగా నిలిచింది. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో మిల్లులకు కేటాయించే విషయమై స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రాలు ప్రారంభిం చడంలో జాప్యం జరుగుతుందని రైతులు ఆరోపిస్తు న్నారు. ప్రతి సంవత్సరం యాసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం ఆలస్యం కావడం ఈలోపు ఏదో ఒక ప్రతిభంధకం ఏర్పడటం హడావుడిగా ధాన్యాన్ని కేంద్రాలకు తరలించటం అకాల వర్షాలకు తడిసి ముద్దవ డము రైతుల నష్టపోవడము జరుగుతుంది . ఇది ఇలా ఉండగా మండల స్థాయిలో వరి కోత యంత్రాల డ్రైవర్లు ఏజెంట్లు యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాస్థాయిలో సమావేశాలు పూర్తి చేశారు. మండల స్థాయిలో ఏడీఏలు ఏవోలు ఏఈవోలు సమావేశాలు నిర్వహించి వారికి పలు సూచనలు ఇవ్వనున్నారు. తడి ఆరక ముందే యంత్రాలతో వరి కోతలు నిర్వహిస్తుండడంతో నష్టం జరుగుతుంది. వెన్ను పచ్చిగా ఉన్నప్పుడే కోస్తున్నారు. దీంతో తాలు తేమ మట్టి ఎక్కువగా వస్తుంది. సీఎంఆర్ గా మార్చేటప్పుడు నూకలు అధికంగా వస్తున్నట్లు మిల్లర్లు పేర్కొంటున్నారు. పచ్చి దాన్యము రావడంతో అందుకు సరిపడా సీఎంఆర్ఓ కేటాయించలేకపోతున్నట్లు మిల్లర్లు అంటు న్నారు. మిల్లర్ల నుండి అధికారులకు ఫిర్యాదులు వస్తున్న నేపధ్యంలో అవగాహన కార్యక్రమాలు వరి కోత యంత్రాల డ్రైవర్లకు ఏజెంట్లకు యజమానులకు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందేలా రైతులకు అధికారులు సూచిస్తున్నారు. గతంలో సీఎంఆర్ బకాయిలు చెల్లించని మిల్లర్లు జిల్లాలో ఉన్నారు. ఇప్పటికే జిల్లాస్థాయి అధికారులు సమావేశాలు నిర్వహించి పలుసార్లు గడువు కూడా ఇచ్చారు. ఇంకా చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయి. ప్రస్తుతము అధికారులు ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో స్పష్టత ఇచ్చి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సి న అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో రైతుల నుంచి రాజకీయ పక్షాల నుండి వ్యతిరేకత వచ్చే అవకాశాలు అవసరమైతే ఆందోళన కూడా చేపట్టనున్నారు. వానా కాలానికి సంబంధించి బోనస్ కొంత పెండింగ్లో ఉందని రైతులు అంటున్నారు. పెండింగ్ బోనస్ బకాయిలు చెల్లించాలని యా సంగి ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు చేసుకున్న 48 గంటల్లో రైతుల ఖాతాల్లో పైకము జమ చేస్తామని అధికారులు ముందుగానే తెలిపారు.

# అక్రమాలకు ఆయనే సూత్రదారి

(మొదటి పేజీ తరువాయి..)

పడుతున్న తరుణంలో జిల్లా కార్యాలయంలో పనిచేసే ఓ కీలక అధికారి ఆ శాఖ ఉన్నతాధికారిని తప్పుదారి పట్టిస్తూ క్షేత్ర స్థాయిలోని సహకార సంఘాల్లో నిధుల దుర్వినియోగానికి తెరవెనుక చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో పెట్రోల్ బంకులకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, లిఖితపూర్వకంగా సమాదానాలు ఇప్పించే ఆ అధికారే ఆ శాఖ ఉన్నతాధికారిని బురిడి కొట్టించే తరహాలో ఎటువంటి అనుమతులు లేవని చెబుతూనే కార్యాలయంకు సంబంధం లేకుండానే పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనుమతులు ఇప్పించారన్న ఆరోపణలు సహకార శాఖను కుదిపేస్తుంది. గత ఐదేళ్లగా జిల్లాలో సహకార సంఘాలకు ధాన్యం కొనుగోళ్ల నిర్వాహణ పేరిట రూ.లక్షలు కమీషన్ల రూపకంగా సొసైటీల్లో జమ అవుతున్నాయి. నిబంధనలు విస్మరించి అడ్డగోలుగా బిల్లులు పెడితే కొరడా ఝులిపించాల్సి న ఆడిట్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన ఓ ఉన్నతాధికారే అక్రమా ర్కులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఆడిట్ రిపోర్టులను తప్పుడు గణాంకాలతో తయారు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే గత రెండు రోజులుగా సహకార సంఘాల్లో చోటు చేసుకుంటున్న నిధుల గోల్మాల్పై "ప్రభాతవార్త" వరుస కథనాలతో ఉతికి పారేస్తుంది. ఎక్కడా ఉన్నతాధికారుల విచారణలో తమ బండారం బయట పడుతుందోనని గుబులు పట్టుకున్న సదరు అధికారి ఉన్నతాధికారుల నుంచి శాఖా పరమైన చర్యలు తప్పించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## కేంద్రాల నిర్వాహణ పేరిట రూ.లక్షల దుర్వినియోగం

రైతులు పండించిన ధాన్యంను కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వాణ పేరిట జిల్లా పరిదిలోని కొన్ని సహకార సంఘాలు సహకార చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని అడ్డగోలిగా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. రైతులకు కనీస వసతులు ఏర్పాటు చేసినట్లు కనికట్టు లెక్కలు చూపుతూ రూ.లక్షల్లో కాసులను దారి మల్లించిన సంఘటనలు జిల్లాలో లేకపోలేదు. కేంద్రాల్లో కనీసం నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోయినా ఏర్పాటు చేసినట్లు, వరి ధాన్యం శుద్ధి యంత్రాలు ఏర్పాటు చేసినట్లు, తూకాలు వేసే స్థలాన్ని వాహనాలతో చదును చేసినట్లు రూ.లక్షలు తప్పుడు బిల్లులు పెట్టి నిధుల దుర్వినియోగం చేసినా కొరడా ఝులిపించాల్సి న ఆడిట్ ఆధికారులు నోరు మెదకపోతున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## అడ్మినిస్ట్రేషన్ పేరిట నిధుల దారి మళ్లింపు

అడ్మినిస్ట్రేషన్ చార్జీల పేరిట సహకార సంఘాలకు చేరాల్సి న రూ.లక్షల కమీషన్ నిధులు జిల్లా స్థాయిలోనే దారి మల్లుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. 2017-18 ఖరీఫ్ సీజన్ నుంచి 2023-24 రబీ పంట కాలం వరకు సంఘాల ఖాతాల్లో జమ చేసే కమీషన్లు అడ్మినిస్ట్రేషన్ చార్జీల పేరిట దర్జాగా నిధులు దారి మల్లుతున్నాయి.

## గన్నీ బ్యాగుల్లో సరఫరాలో నిధుల గయాబ్..

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరు గన్నా బ్యాగుల సరఫరాలో భారీ స్థాయిలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు జిల్లా పరిధిలో గుప్పుమంటున్నాయి. సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు బాధ్యతలను సహకార కేంద్రాలకు అప్పగించింది. 2017-18 ఖరీఫ్ సీజన్ నుంచి 2023-24 రబీ పంట వరకు జిల్లాలో సుమారుగా 36,22,927 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను 9,05,73,181 గన్నీ బ్యాగులను ఉపయోగించినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇందులో 5,13,40,755 పాత బస్తాలు, 3,92,32,426 కొత్త గన్నీ బ్యాగులు వినియోగించినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. కాగా 2021-22 ఖరీఫ్ సీజన్లో గన్నీ బ్యాగులు మాయమైనట్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుంచి రూ.37,77,163లు, 2022-23 ఖరీఫ్ సీజన్లో రూ.32,31,538లు, 2022-23 రబీ సీజన్లో రూ.80,10,630ల చొప్పున జిల్లా సివిల్ సప్లై శాఖ నిధులను కోత విధించడంతో అక్రమాలు ఏ స్థాయిలో అంతు చిక్కని సమస్య నెలకొంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సహకార సంఘాల్లో నెలకొన్న అవినీతి అక్రమాలను వెలికి తీసి అక్రమార్కులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# కల్యాణం...రమణీయం కమనీయం అనిర్వచనీయం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

అంతా రామమయం ....జగమంతా రామమయం అంటూ వీది వీది వాడ వాడ రామనామస్మరణతో మారుమ్రోగింది.శ్రీరామనవమి సందర్భంగా అందరి బంధువు రామయ్య తండ్రి కళ్యాణోత్సవ మహోత్సవాన్ని మండలమంతటా ఘనంగా నిర్వహించారు.అన్ని గ్రామాలలో కొలువై ఉన్న ఆలయాలలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు.ఆదివారం అభిజిత్ లగ్నంలో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి గాను ఆలయాలను రంగురంగుల పూలతో, చలువ పందిళ్ళతో అలంకరించి ఉత్సవాలను ఇంటి పండుగలా ఘనంగా నిర్వహించారు.రావయ్యా రామయ్యా..ఈ ఎదుర్కోలు నీకేనయ్యా..రమణీలామ సీతమ్మ ఎదురుచూపులు నీ కోసమేనయ్యా..అంటూ వివాహ మహోత్సవానికి ముందు భక్తులు ఎదురుకోలోత్సవాన్ని నిర్వహించారు.నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలిల ఆధ్వర్యంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ ఆయనను స్వామివారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ,పానకం వడపప్పు, మజ్జిగ అందజేశారు.పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు,భక్తులు వస్తు రూపేణా, ధనరూపేణా ఉత్సవాలకు తమ తమ సహాయ సహకారాలను అందజేసినందుకు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపిటిసిల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు



పాశం శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల భరత్, వడ్డెగోని నర్సింహ్మా, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, యానాల రాంరెడ్డి, మట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు,ఇడుకుళ్ళ భిక్షమయ్య,ప్రజ్ఞాపురం సత్యనారాయణ,పుల్లెంల అచ్చాలు, దూదిమెట్ల స్రవంతి, రాదారపు భిక్షపతి విజయలక్ష్మి, ఆలయ అభివృద్ధి కమిటి గౌరవ అధ్యక్షులు సామకొండల్ రెడ్డి, కమిటి సభ్యులు ఐతరాజు రమేష్, జెనిగె భిక్షం, లింగాల రాములు, ఆరకట్ల సాంబశివరావు, పాశం పూలమ్మ, కొప్పు భాగ్యమ్మ, తెలుసూరి సత్తమ్మ, పుల్లెంల లింగయ్య, గంధం భాస్కర్, దోసపాటి వేణు, తడకమండ్ల వీరప్రసాద్,కొప్పు నర్సింహ్మా, బండారు రమేశ్, ఐతరాజు వెంకన్న,ప్రజ్ఞాపురం పుల్లయ్య, దాతలు పూలు-యాద సునిత వెంకన్న, అన్న ప్రసాదం-పుల్లెంల మహేష్ పద్మ,తదితరులు,గ్రామస్థులు భక్తులు పసునూరి దయాకర్, బండారు శ్రీనివాసులు, పసునూరి పాండురంగయ్య, పాల్వాయి భాస్కర్రావు,ప్రసాద్,పురప్రముఖులు,భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చిట్యాల మండలంలోని సుంకెనపల్లి, వనిపాకల, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఆపార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ దిమ్మెల వద్ద పార్టీ జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. పార్టీ శ్రేణులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జనసంఘ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్ కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎంతగానో కష్టపడి పని చేస్తున్నారని, ప్రపంచలోనే భారత దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడమే ప్రధాని నరేంద్ర మోదీ టార్గెట్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహా, మండల అధ్యక్షుడు పీకె వెంకన్న, మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహా గౌడ్, మాజీ



ప్రధానకార్యదర్శులు బొడిగె లక్ష్మయ్య గౌడ్, బాతరాజు గణేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, మండల అధ్యక్షులు చెన్నోజు సాయికిరణ్ చారి, బూత్ అధ్యక్షులు బల్లురి వెంకటేష్ గౌడ్, రాచకొండ నరేష్, మైళ్ల పరమేష్, మోర ధనుంజయ, సిలివేరు నర్సింహా, సురేష్, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ వెంకటేశం, నాయకులు పాపని వాసుదేవ్, అంజన్ కుమార్, నీల నర్సింహా, పీకె మహేష్, శివకోటి ప్రవీణ్, బుంగ రాజేందర్, బాతరాజు రఘు, చింతకాయల ప్రవీణ్, గరిషె లింగస్వామి, వెల్లంకి లక్ష్మణాచారి, చిట్టిపోలు ప్రమోద్, గుడిసె సత్తి, మల్లెబోయిన లింగస్వామి, గంగాపురం లింగస్వామి, బల్లురి సురేష్, గుడ్డేటి మల్లేష్, ఆవుల మహేష్, చింతకాయల సాయికుమార్, పీకె సురేష్, మిడిదొడ్డి నర్సింహా, గంట మల్లేష్, బుంగ ప్రవీణ్, బుంగ వంశీ చరణ్, రెడపాక శంకర్, సిందం లింగస్వామి, కుంభం శేఖర్, గోపగోని అంజయ్య, సిందం లింగస్వామి, జవాజి రమేష్, బత్తుల సైదులు, బాలగోని నరేష్, గరిషె నరసింహ, కళ్లెం రమేష్, బింగి నవీన్, గరిషె ఎల్లయ్య, బొడిగె లింగస్వామి, గరిషె అరవింద్, పొట్లపల్లి చంద్రయ్య, సుభాష్ గౌడ్, వడ్డేపల్లి మురళి, మోర రాములు, ప్రశాంత్, తెల్సూరి నర్సింహా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతటి సదానందంకు ఉగాది పురస్కారం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

:తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సహకారంతో వివంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహిత్యరంగంలో విశిష్ట కృషి చేసిన వారికి అందించే శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలకు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన రచయిత అంతటి సదానందం ఎంపికైనట్లు వివంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేస్తున్న సదానందంను ఉగాది పురస్కారం 2023కు ఎంపిక చేసింది. సదానందం డ్రైవర్ గా పనిచేస్తూనే సాహిత్య రంగంలోనూ కృషి చేస్తున్నారు. ఈనెల 7న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పురస్కారాలు అందజేయనున్నారు. డ్రైవర్ నుండి రచయితగా... సదానందంసాధారణ ప్రజల నాలుకలపై అలవోకగా ఆడే పదాల కూర్పుతో పాటలు రాస్తున్నారు. చదువురానివారు సైతం పాట మొత్తం గుర్తుపెట్టుకొని పాడే అంత తేలికగా రాశారు. ఎలాంటి సాహిత్య, పాండిత్య నేపథ్యం లేని సాధారణ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ, ఎంతో కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించాడు సదానందం. ఆయన తన స్వగ్రామమైన గుండ్రాంపల్లి చరిత్రను శ్రీరాముడు నడిచిన నేల మనఊరు గుండ్రాంపల్లి, గ్రామ దేవతలు శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీ మ్రదేవమ్మ, మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పేరిట రచించి పుస్తకాలు అచ్చువేయించారు.



అదేవిధంగా శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీ మ్రదేవమ్మ, మారెమ్మ అమ్మవార్ల పేరిట ఏడు గీతాలను రచించి భక్తి స్వరాలు పేరిట సీడీరూపంలోకి . గీత కార్మికులపై తాటిచెట్టమ్మా తల్లీ.. తాటి చెట్టమ్మా, అన్నారా.. గౌడన్నా రారా, చుక్కల అంచులో ఉన్న సురాపానకం అనే పాటలతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి గుండెకాయగా నిలిచిన గుండ్రాంపల్లి చరిత్రను ఉద్యమాల నల్లగొండ జిల్లాలో మమ్ముగన్న తల్లి గుండ్రాంపల్లిరా అనే పాటను, అక్షరాల విలువను, గురువుల గొప్పతనాన్ని తెలిపేలా అక్షరమా నిను మరచి ఎలా ఉండగలనమ్మా.., అక్షరాలనే అమ్ముకొనె రోజులొచ్చే అనే పాటను, వరకట్నంకు వ్యతిరేకంగా నేటి ఆడపిల్లనే రేపటి అమ్మ నేపథ్యంలో భారతంలో ఆడపిల్లనీ అనే పాటలతో పాటు మరికొన్ని పాటలు రచించారు. వీటిని వీడియో చిత్రీకరించి ఎంవైజీ మ్యూజిక్, ఫ్రెండ్స్ క్రియేషన్స్, విలేజ్ లైబ్రరీ ఫ్లోక్ సాంగ్స్ అనే యూట్యూబ్ ఛానెల్స్ లో నిక్షిప్తం చేశారు. గుండ్రాంపల్లి రత్నాలు పేరిట త్వరలోనే మరో పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది తర్వాత 42 వార్డులో జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 68 వ బూత్ లో సంకినేని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతి లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ఒక సంవత్సర కాలంలోనే అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు, పట్టణ ఉపాధ్యక్షులు కందుల రమేష్, పట్టణ కార్యదర్శి పంతంగి సాలయ్య, జిల్లా నాయకులు బండ్లపల్లి శ్రీనివాస్, గట్ల ఉమేష్, గిలకత్తుల కరుణాకర్ గౌడ్, కోడి లింగయ్య, అయినాపురపు శ్రీనివాస్, కృచం సురేష్, రాపోలు ఉపేందర్, ఏక స్వామి, బోర రమేష్ , గన్నోజు భరత్ ,కృష్ణ, శీలం శ్రీనివాస్ , గుండెపురి శివ, పిట్టల వెంకన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ,6ఏప్రిల్,ప్రభాతవార్త:



మర్రిగూడ గ్రామశాఖ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు వెంకటంపేట శేఖర్ అధ్యక్షతన భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుపి.రాజేందర్ నాయక్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు బోయపల్లి రాజుగౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు యాస అశోక్‌రెడ్డి,గ్యార యాదగిరి,గ్యార గోపాల్,గ్యార రామలింగం,వంగ యాదయ్య,కుమారస్వామి,చావల వెంకటేష్,పగిళ్ల లింగస్వామి,కుక్కల వెంకటేష్,జగన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

మర్రిగూడ,6ఏప్రిల్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఆదివారం భక్తులు ,గ్రామస్తులు,పెద్దలు,ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయాలను ముస్తాబు చేసి స్వామివారికి అలకరణ చేసి ఘనంగా పలు ఆలయాలలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని తిరుగండ్లపల్లి,కమ్మగూడపల్లి,ఎర్రగొండపల్లి,మర్రిగూడ ,వట్టిపల్లి,దామర భీమనపల్లి,ఎ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అదేవిదంగా ఆయా గ్రామాల్లో నిర్వాహకులను పుణ్య దంపతులను స్వామివారి సమక్షంలో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా స్వామివారి ఆశిస్సులను పొందారు. పలువురు భక్తులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు,భక్తులు

## బీటీ రణధీవే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం పోరాడుదాం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6



సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదివే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో కామ్రేడ్ బీటీ రణదివే 35 వర్థంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపుమేరకు అమరవీరుల స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించడం కోసం ఏప్రిల్ నెలలో ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కులాల పేరుతో, మతాల పేరుతో చీల్చి కార్పొరేట్ శక్తులు తమ దోపిడీ కొనసాగిస్తున్నాయని అన్నారు. మనువాదాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకుందమని మైనారిటీల, దళితులపై ,గిరిజనులపై, మహిళలపై, జరుగుతున్న దాడులను ప్రతిఘటిస్తూ మనుషులంతా ఒక్కటే అంటూ సామాజిక న్యాయం కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని సిఐటియు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొప్పు శ్రవణ్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, అర్థం శ్రీనివాస్,గోపినాథ్, మహమూద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఉషయ్య

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని ఔరవాణి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమాలలో నార్కెట్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జక్కలి పరమేష్, రూపని వెంకన్న, సతీష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# బుర్ర బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం అభినందనీయం

**అనంతగిరి ఏప్రిల్ 06 ప్రభాత వార్త:** అన్నదాన కార్యక్రమం అనేది పేదల కడుపు నింపే ఓ బృహత్తర కార్యక్రమని అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకొని బుర్ర బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అన్న వితరణ చేశారు. అనంతరం కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పండుగల సమయంలో ఉత్సవాలు ముగిసిన అనంతరం పేదలకు అన్నదానం చేయడం అనేది హిందువుల సంప్రదాయంగా వస్తుందని, ఇటువంటి కార్యక్రమాల ద్వారాపుణ్యఫలం సిద్ధిస్తుందని ఉద్ఘాటించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని



ఆయన నిర్వాహకులకు సూచించారు. అనంతరం మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర సుదారణి పుల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవంలో అన్నదాన కార్యక్రమం చేయడం సంతోష్కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బుర్ర నర్సి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల గౌరవాధ్యక్షులు కొండపల్లి వాసు, డేగ కొండయ్య, బాబు నాయక్, మాజీ సర్పంచి కూరపాటి భూపతి, ప సర్పంచ్ ఎస్కె కబీర్ సాహెబ్, మాజీ ఎంపీటీసీ కర్ష అనూష భాస్కర్ ,దేవరపల్లి కోటి రెడ్డి, బుర్రా గోవింద రెడ్డి, బుర్రా బస్వి రెడ్డి, ఉప్పునూరి వెంక టరెడ్డి, కర్నాటి రాజమోహన్ రెడ్డి, ఆళ్ల సురేందర్ రెడ్డి, కూరపాటి అచ్చయ్య, ఎస్ కే నాగుల్ మీరా సాహెబ్, మిరియాల దుర్గా, పాలపాటి ఏసోబు, పిల్లి నాగేశ్వ రావు, కర్నాటి లచ్చిరెడ్డి, కత్రం వీరారెడ్డి, వెంకట రామి రెడ్డి, వాక పుల్లారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాజపేయి శత జయంతి జరుపుకోవడం మన బాధ్యత

**అనంతగిరి ఏప్రిల్ 0 6 ప్రభాత వార్త:** వాజ్‌పేయి అఖండ భారతం కోసం కలలు కన్న దార్శనికుడు అని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. మంగళవారం వాయిల సింగారం గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్ల శ్రీలత రెడ్డి మాట్లాడుతూ భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు, యుద్ధతంత్రం తెలుసునని నిరూపించిన నాయకుడు అని, సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు అని వాజ్‌పేయిని కొనియాడారు. అంతేగాక తన



జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడని, శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు అని కీర్తించారు. ఇక తన కవిత్వంతో జాతి ఊపిరిలో నిత్యం నిలిచిన అమరుడు మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి శతకోటి వందనాలాన్నారు. అనంతరం సీతారామ దేవాలయంలో కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయోధ్య ఉద్యమంలో మీర్జాపుర్ లో 30 రోజులు జైలులో వున్న గ్రామానికి చెందిన రామభక్తుడు దాముూలూరి సత్యనారాయణ, దంపతులను సన్మానించారు. గ్రామంలో సీతారామ కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కనగాల నారాయణ, మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, వెలువోలు చిట్టయ్య, మల్లెబోయిన వెంకటేష్, పగిడి రామారావు, శ్రీ నాగిరెడ్డి, శీలం సైదులు, షేక్ యాకూబ్, వట్టికూటి పాపయ్య, బొర్రా నవీన్ జిల్లా జనార్ధన్ లింగయ్య, మల్సూర్, పగిడి ఉపేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అనంతగిరి ఏప్రిల్ 06 ప్రభాత వార్త**

:మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో బిజెపి పార్టీ 46వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బిజెపి జెండా ఎగరవేసి నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, మల్లెబోయిన వెంకటేష్ శీలం సైదులు, పగిడి ఉపేందర్, కొరివి వెంకటేశ్వర్లు ,పగిడి వంశీ అంకర్ల వెంకటేశ్వర్లు ,మట్టపల్లి రంజిత్ కుమార్ ,సాగర్ల వీరన్న నలమద లింగస్వామి తోకల మల్సూర్ పిట్టల రఘునాథం బొజ్జ గూడెం వెంకటి ,జిట్టబోయిన వెంకటేశ్వర్లు, శెట్టి శీను, చిప్పలవెంకటేశ్వర్లు, నంద్యాల వెంకటేశ్వర్లు, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, మంగలి నారాయణ, చుండూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సహాయం



**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి ఆదివారం సహాయం చేశారు. అల్లం బిక్షం, సావిత్రమ్మ దంపతులకు గ్రామానికి చెందిన వట్టికూటి రమేష్ రేణుక దంపతులు 50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు నూతన వస్త్రాలు అందజేశారు. తమ దాతృత్వాన్ని చాటు కున్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సహాయం చేసి ఆదుకున్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కోదాడ,ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. దీనికి నిదర్శనమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతికి తావు లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కో కన్వీనర్ బోలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట నరసయ్య, సీనియర్ నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, జల్లా జనార్ధన్, మల్లెబోయిన వెంకటేష్ బాబు, పురుషోత్తం, నాగేశ్వరరావు, కిరణ్, సతీష్, రవి, నాగేంద్ర చారి, ఎడ్లపల్లి రామారావు, నరసింహారావు పాల్గొన్నారు.


## బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** నడిగూడెం మండలం కేంద్రంలో ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో బండారు వీరబాబు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవి కూడా మండల ప్రధాన కార్యదర్శి రైతు కళ్యాణ్, నడిగూడెం మండల ఉపాధ్యక్షులు కేశగాని పాపయ్య, మామిడి రామకృష్ణ, బూత్ అధ్యక్షులు వీరన్న గౌడ్, బిక్షపతి, రాజుల వినోద్, గోపిరెడ్డి, శ్రీధర్, గోపాల్ కృష్ణ, మహేష్, సతీష్, నాయకులు వెంకటేష్, కొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయాలు రామనామ స్మరణతో మారుమోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల కల్యాణాన్ని కన్నుల విందుగా తిలకించారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, వల్లపురం, రామచంద్రపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయ స్వామి దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ, శంభుని వెంకటప్రసాద్, లక్ష్మీ ౖనరసింహచార్యులు ఎంతో నిష్టతో కళ్యాణ క్రతువును నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. దేవాలయాల్లో రెండు మూడు గంటల పాటు కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు కన్నుల విందుగా తిలకించారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం స్వామివారిని గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

## కళ్యాణ మండపానికి విరాళం

**నడిగూడెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**



నడిగూడెంలో శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణ మండపానికి నడిగూడెం గ్రామానికి చెందిన దివంగత మాడుగుల రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం వారి సతీమణి సుజాత కుటుంబ సభ్యులు 15 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలను కమిటీ అధ్యక్షులు బి వెంకట రత్నం కార్యదర్శి కొండ వెంకన్న కమిటీ సభ్యులు సూర్యప్రకాశరావు మహేష్ ,మోహన్ రావు, చెన్నూరిబాబు ,అప్పారావు, దయాకర్, దివ్వెల శ్రీనివాసరావు ఉపేందర్ తదితరులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కోదాడ పిఎసిఎస్ పరిధిలోని ఎర్రవరం, రామలక్షి ౖ పురం, బీక్యాతండా, గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు. వానకాలంపంటలకు రైతులకు 500 రూపాయలుబోనస్ 100!! రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు, ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ సుభాష్, భాషా బోయిన భాస్కర్, డైరెక్టర్లు గుగులోతు రవి, సుదర్శన్, మండారి శీను, అన్నం రవీందర్ రెడ్డి, వీరేపల్లి సత్యం వెంకటేశ్వర్లు నల్లజాల గోవర్ధన్ రామారావు, సీఈవో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

## పులకించిన భక్తజనం

ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 06 ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవ పోషకులు మురారి శెట్టి జ్యోతి కిషన్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి కళ్యాణాన్ని వేదపండితులు మంత్రోచరణతో జరిపించారు. భక్తులు సీతమ్మ తల్లికి ఒడిబియ్యం సమర్పించారు. భక్తులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ



పోషకులు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే మండలంలోని పారుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా శ్రీ రామ నవమి ఉత్సవాలలో పాల్గొని సీతారాముల కల్యాణం కనుల పండవగా జరిపారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్, అఖిలపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, మాజీ ఎంపిటిసి యాస కవిత, ప్రతికంఠం హేమలత రాజు, పోతగాని మల్లేష్, దశరథ గౌడ్, మల్లేశం, గట్టు శంకర్, బబ్బురి లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

రామన్నపేట ఏప్రిల్ 6 ప్రభాతవార్త

విద్యార్థులు వారు పాల్గొనే ఏ క్రీడలో అయినా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి విజయం కోసం పోరాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి అన్నారు. ఆదివారం నాడు రామన్నపేట పట్టణ కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో, మండల నాయకుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన మైదానంలో రామన్నపేట ప్రీమియర్ లీగ్ సీజన్ 3 టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మైదానంలో బ్యాటింగ్ చేసి అలరించారు.గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి ఎదగాలని ఆయన కోరారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనపరిచినప్పుడే విజేతలుగా నిలుస్తారన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజం అని, ఒడినవారు మరోసారి గెలుపునకు ప్రయత్నించాలనీ సూచించారు. ఆటలతో శారీరక దారుఢ్యం మెరుగుపరడమే కాకుండా మానసికోల్లాసం కలుగుతుందన్నారు.క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని



ప్రదర్శిస్తూ, అందరితో స్నేహపూర్వకంగా మెదులుకోవాలని సూచించారు. మీకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జినుకల ప్రభాకర్,మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, గుత్తా నరసింహారెడ్డి,మాజీ ఎంపిటిసి ఎండి రెహాన్, జెల్లా వెంకటేష్,రామిని రమేష్,ఎండి జమీరుద్దీన్, గరిక సత్యనారాయణ, ఎండి అక్రమ్,సాల్వేరు లింగం, మోటే రమేష్,కోట సుధాకర్,కొమ్ము శేఖర్, వడ్లకొండ సాయి కృష్ణ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

బొమ్మలరామారం ఏప్రిల్ 6 ప్రభాతవార్త :



బొమ్మలరామారం మండల కేంద్రం లోని రాముల వారి ఆలయంలో గుండు గిరిధర్ శర్మ పంతులు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పండుగ రాజు మరియు డైరెక్టర్లు అందరూ కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలట్. పిఎసిఎస్ చైర్మన్ గుదే బాల నరసింహా యాదవ్. మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. మాజీ ఎంపీటీసీ మైలారం ఈదమ్మ యాదయ్య. ఆలయ కమిటీ డైరెక్టర్లు గుండోజు మోహన్ రావు. బేతాళ లక్ష్మణ్. లింగ రామచందర్ గుప్తా. సాదుల ప్రవీణ్. మునగాల గోపీచారి. సోగడ యాదగిరి. దత్తపల్లి సత్తిరెడ్డి. మర్తూరి జంగయ్య. సిద్ధగౌని శ్రీనివాస్ గౌడ్. గ్రామ నాయకులు మర్రి భగవంత రెడ్డి.గుర్రాల లక్ష్మారెడ్డి. బేతాళ శ్రీనివాసులు. ఉప్పల గురువారెడ్డి. గ్రామ యువకులు పాల్గొన్నారు...

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

మోత్కూర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మోత్కూర్ మండల ప రిధిలోని 10 గ్రామాలలో మరియు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు వార్డులలో ఆది వారం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా కమనీయంగా వేద పండితుల మధ్య భాజా భజన్త్రీలతో భక్తి శ్రద్ధలతో భక్తుల జంటలు, ఆలయ కమిటీ నిర్వాహకుల మధ్య ఘనంగా కళ్యాణాలు నిర్వహించారు భక్తులు తీసుకొచ్చిన నూతన వస్త్రాలను సీతారాములకు సమర్పించి పుస్తె మట్టలను సమర్పించి కుడుక ఖర్జూర ఒడిబియ్యాలతో విగ్రహాలకు ఒడిబియ్యం పోశారు.కట్న కానుకలు సమర్పించుకొని మొక్కులను తీర్చుకున్నారు. శ్రీ ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారం బుస రవిసోమ నరసయ్య సోమ వెంకన్న రాముని బండపై జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అగస్త్య రేఖ గౌడ్, గుర్రం కవిత లక్ష్మీ నరసింహా రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్ దబ్బుటి విజయ రమేష్,అధ్యక్షులు మొలకల మధు , బీసు భాష, నీల యాకయ్య, బీసు మల్లికార్జున్, మొలకల రమేష్, మొలకల వెంకటేష్, డాక్టర్ బీసు మల్లేశం, మర్రి వెంకన్న, మన్నె నాగార్జున, దబ్బేటి శీను,గ నగాని మహేష్, కల్వల రాము, మన్నె సత్యనారాయణ, బిసు నరేష్, బిసు రాంబాబు, బి.సు రంజిత్, మన్నె మల్లయ్య, గ్రామ పెద్దలు బిసు సత్తయ్య, బీసు చంద్రమోళి, ఘనగాని నాగేషు కొండాపురం హనుమాన్ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో నీల వెంకటేష్, మన్నే వెంకటేశు, బాల గాని శ్రీను, బిసు రవి, రిటైర్డ్ ఎంఈఓ మన్నే అంజయ్య, నీల వెంకటేష్, మన్నె నర్సింహ, మన్నే శివ, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వార్త

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల ఎం బీ బీ న గ ర్ ంండల కేంద్ర౦లోని పోచంపల్లి చౌరస్తా వద్ద బిజెపి మండల అధ్యక్షుడు ఇంజమూరి ప్రభాకర్ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కర చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కన్వీనర్ బోయపల్లి గోపాల్ రెడ్డి, కో కన్వీనర్లు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పసలాది రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎంజాల బలరాం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు గాదే లింగారెడ్డి, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షుడు నీలం లక్ష్మణ్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ధరావత రాజు, బిజెపి మండల పదాధికారులు బిజెపి మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

మండలంలోని కొరటికల్ గ్రామంలో బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద బూత్ అధ్యక్షులు కోల సోమేష్ బీజేపీ పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలన్నారు.జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా పార్టీ అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, మండల కార్యదర్శి రాగటి సురేష్, యువ మోర్చ మండల నాయకులు నవీన్ మోటె సాయి కుమార్, సొప్పరి రాజు, సొప్పరి సాయి కుమార్, అజయ్, హరీష్ మహిళలు శోభ, రుక్కమ్మ, బక్కమ్మ,అంజమ్మ, ఇందిరమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం తయారీ ముఠా అరెస్టు

**...600లీటర్ల స్పిరిట్,660లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం ....మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**





*చండూరు/నాంపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త:* నల్లగొండ జిల్లా చండూరు,నాంపల్లి మండల కేంద్రాలలోని శివారులో అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాను అరెస్టు చేసి,వారినుండి 600లీటర్ల స్పిరిట్,660లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు.చండూరు,నాంపల్లి మండల కేంద్రాల్లో భారీగా కల్తీ మద్యం దందా జరుగుతుండగా,ఈ నెల 2వ తేదీన పోలీసులు దాడులు నిర్వహించి స్పిరిట్,1500 లీటర్ల కల్తీ మద్యం పట్టుకున్న విషయం విదితమే.దీనికి సంబందించిన ఐదుగురు నిందితులను పట్టుకుని విచారించినట్లు తెలిపారు.వివరాలను ఆదివారం మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు.చండూరు మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జానీ పాషా అనే వ్యక్తి గతంలో హైద్రాబాద్‌లోని చైతన్య పురిలో మటన్‌షాపులో పని చేసేవాడని,అదే సమయంలో అక్కడ తుర్కయాంజల్‌కు చెందిన శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడి అతనివద్ద రెండు సంవత్సరాలు డ్రైవర్‌గా పని చేసే క్రమంలో అతని బావమర్ది అయిన బెంగుళూరుకు చెందిన శ్రీనివాస్‌గౌడ్‌తో పరిచయం ఏర్పడిందని ,అతను కర్నాటక రాష్ట్రంనుండి ముడి సరుకు తీసుకు వచ్చి హైద్రాబాద్ శివారులో నకిలీ మద్యం తయారు చేస్తుండగా,2019లో పలు కేసులు నమోదు అయినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా,శ్రీనివాస్‌గౌడ్ జానీకి ఫోన్‌చేసి నకిలీ మద్యం తయారీకి అనువైన ప్రదేశం చూపిస్తే ,నకిలీ మద్యం ఇస్తానని,5లక్షలు ఇస్తే 10లక్షల విలువగల మద్యం తయారు చేసి ఇస్తానని చెప్పగా,జానీ పరిచయస్తుడు అయిన ఏ వన్ నిందితుడు ఎర్ర జెల్ల రమేష్ (చండూరు),అదే గ్రామానికి చెందిన దోమలపల్లి యాదగిరి అలియాస్ మంగలి గిరిలు కలిసి నాంపల్లి మండలం గునుగల్లిలో ఉన్న రమేష్‌కు చెందిన కోళ్లఫారం తోటలో కల్తీ మద్యం తయారీ పెట్టడానికి నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. జానీ,రమేష్,యాదగిరిలు శ్రీనివాస్‌గౌడ్‌తో మాట్లాడి ఫిబ్రవరిలో కన్ఫర్మ్ చేసుకుని 5 డ్రమ్ముల స్పిటిట్ తీసుకువచ్చి తోటలో పెట్టినట్లు, ఎర్రజెల్ల రమేష్,మంగలి యాదగిరి రూ.2లక్షల చొప్పున మొత్తం రూ.6లక్షలు శ్రీనివాస్‌గౌడ్‌కు ఇచ్చినట్లు తెలిపారు.శ్రీనివాస్‌గౌడ్ 10లీటర్ల క్వాంటిటీగల 40 బిస్లరీవాటర్‌బాటిల్స్ తెచ్చి 3రకాల స్ప్రేలు రెండు స్పిరిట్ డ్రమ్ములలో కలిసి కల్తీ మద్యం తయారు చేసి సుమారు 20 లీటర్ల 40 బబుల్స్‌లలో నింపి,రెండు మూడురోజుల పులియబెట్టి అనంతరం ఒక్కో బబుల్‌ను రూ.10 వేలకు అమ్మాలని చెప్పినట్లు ,అలా వీరు ముగ్గురూ కలిసి మునుగోడులోని వైన్‌షాపుల్లో పార్టనర్ జాల వెంకటేష్‌తో కలిసి మద్యం సరఫరా చేయడానికి నిర్ణయించుకోగా ప్యాకింగ్ సరిగా లేదని అతను చెప్పడంతో ,రమేష్ తన అత్తగారి ఊరిలో పరిచయం ఉన్న బోమ్మరబోయిన భార్గవ్‌ను సంప్రదించగా,అతను రూ.10వేలు ఇచ్చి 20 లీటర్ల 4 బబుల్స్‌ను బెల్టు షాపు నిర్వాహకులకు సరఫరా చేయడానికి ప్రయత్నించగా,వారు నిరాకరించినట్లు తెలిపారు.జీనీ పాషా డ్రైవర్ అయిన సాయం ఉపేంద్రకు డబ్బులు ఇస్తామని,చెప్పిన ప్లేస్‌కు కల్తీ మద్యం సరఫరా చేయాలని చెప్పి సరఫరా చేస్తున్న క్రమంలో నిందితులు ఏ-1 ఎర్రజెల్ల రమేష్,ఏ-2 శ్రీనివాస్‌గౌడ్,ఏ-3మహ్మద్ జానీ,ఏ-4దోమలపల్లి యాదగిరి,ఏ-5 బొమ్మరబోయిన యాదగిరి పట్టుకున్నట్లు వెల్లడించారు.ఈ కల్తీ మద్యం ప్రజలు తాగితే ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు.వీరిని నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అదేవిదంగా చండూరు మండలం దుబ్బగూడెం గ్రామంలో ఒక గుడిసెలో నేరస్తులకు సంబందించిన 20 బబుల్స్ 400లీటర్లు స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ చండూరు పోలీస్‌వారు కేసు నమోదు చేసుకున్నారు.నేరస్తులను పట్టుకోవడంలో దేవరకొండ ఏఎస్‌పి పి.మౌనిక పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్‌బాబు, ఎస్‌ఐలు మహేందర్,శివప్రసాద్,నాంపల్లి సిఐ రాజు ఆధ్వర్యంలో నాంపల్లి ఎస్ఐ ఎం.శోభన్‌బాబు, స్టేషన్ సిబ్బందిఎక్సైజ్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*చండూరు,6ఏప్రిల్,ప్రభాతవార్త:* చండూరు మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు.స్థానిక మెయిన్ సెంటర్‌లో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరించారు.బూత్ పరిధిలో బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ జెండా ఎగురవేశారు.నాయకులు,కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి ,దీన్‌దయాళ్‌జీ ఆశయ సాధనకోసం వాజ్‌పేయ్,ఆద్వానిల స్ఫూర్తితో మోదీజీ నాయకత్వంలో పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు మోసపోయారని ,హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికిక అందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.ప్రతి కార్యకర్త బిజెపి సిద్ధాంతాలు అనుసరిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,మంచుకొండ రామ్మూర్తి,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సోమ నరసింహ,కౌన్సిల్‌సభ్యులు భూతరాజు శ్రీహరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,సోమ శంకర్,పేర్ల గణేష్,ఇరిగి ఆంజనేయులు,సామ వెంకట్‌రెడ్డి,భూతరాజు స్వామి,దోటి శివ,గండు శ్రీకాంత్,చెనగాని శేఖర్,పల్లెగోని చంద్రమౌళి,బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్,బోయపల్లి కిరణ్,చెరిపల్లి కృష్ణ,పున్న అరుణోదయ,రామిశెట్టి ,పున్న నరసింహ,మర్రి నరేష్,నకిరేకంటి శ్రీను,రాజశేఖర్,వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



*చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త:* సీతారామచంద్రస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం గొల్లపల్లి విరాట్‌నగర్ కాలనీలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా,రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ రోజు దేశవ్యాప్తంగా సీతారాములవారి కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు.ఆ సీతారామచంద్రస్వామి ఆశిస్సులతో ఈ దేశం,రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల విశ్వనాథం,మాజీ ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేష్,దెంది వినోదమ్మ జంగిరెడ్డి,దెంది వెంకట్‌రెడ్డి,దెంది సుభాష్ రెడ్డి,దెంది శ్రీనాథ్‌రెడ్డి,బొజ్జ లావణ్య పురుషోత్తంరెడ్డి,దెంది జనార్ధన్‌రెడ్డి,బొజ్జ చంద్రరెడ్డి,బొజ్జ శ్రీనివాస్‌రెడ్డి,ఆకుతోట శేఖర్,మునుకుంట్ల కిష్టారెడ్డి,అనంతుల శ్రీకాంత్,అనంతుల మహేష్,కాసాని శ్రీకాంత్,అనంతుల కాటమయ్య,వరికుప్పల శివ,నక్కమోని శ్రీను,అనంతుల రాములు, దార్ల రవి,దార్ల లింగ బ్రహ్మం,సంకోజు సుధాకర్,సంకోజు శ్యామ్,దార్ల వీరబ్రహ్మ,ఒదార్ల పెద్ద నరసింహ,సంకోజు ఈశ్వరయ్య,అలువాల నరేష్,వాకిటి జంగయ్య,అనంతుల శివ,మల్లేష్, ,గొల్లపల్లి గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6*



బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సన్నాహకాల కార్యక్రమాలలో భాగంగా పాల్గొన్న నాయకులు పార్టీ అధినేత కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను కలవడం ఎంతో ఆనందంగా ఉందని కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు.కేసీఆర్‌ను ఎర్రవెల్లిలో కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో పాటుమాజి ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్ ఉన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన చిరమర్తి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6*

శ్రీ రామనవమి పర్వదినం పురస్కరించుకొని నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగేలా చేయాలని స్వామి వారిని కోరుకున్నాని అన్నారు.ఆయన వెంట పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, వ్యవసాయ కమిటి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి,మాజి ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్, చెర్వుగట్టు ఆలయ మాజి ధర్మకర్త పసునూరి శ్రీనివాస్, మాజి వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్, బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, ఐతరాజు రమేష్,స్థానిక నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*చండూరు,6ఏప్రిల్,ప్రభాతవార్త:*



శ్రీరామనవమిని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ ప్రాచీన రామాలయంలో సీతారాములు కళ్యాణ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ కళ్యాణ వేడుకల్లో చండూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు, తంబ్రాలు సమర్పించారు.అనంతరం వారు దేవస్థాన అభివృద్ధికి రూ.లక్ష,10వేల16 విరాళం ప్రకటించారు.ఈ వేడుకల్లో లక్ష్మణ్,రాజు,అన్నెపర్తి శేఖర్,గుంట వెంకటేశం,పులిపాటి ప్రసన్న, జూలూరి శ్రీను,జూలూరి ఆంజనేయులు,ఉభయ దేవాలయాల కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, అధిక సంఖ్యలో భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం వైన్ షాపుల్లో క్రయ విక్రయాల్లో నిఘా

## .అధికారుల పాత్ర గుడ్డిలో మెల్ల

మర్రిగూడ,6ఏప్రిల్,ప్రభాతవార్త: కల్తీ మద్యం వైన్‌షా4పుల్లో క్రయ విక్రయాల్లో అధికారుల పాత్ర గుడ్డిలో మెల్లగా వ్యవహరిస్తూ మందుబాబుల జీవితాలతో ఆడుకుంటున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను సైతం బేఖాతు చేస్తూ వైన్‌షాపులనుండి అధిక మొత్తంలో నెల మామూళ్ల మత్తులో లావాదేవీలు పొందుతూ నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న సందేహం చెప్పకనే చెప్పవచ్చు. తన నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలన్న ఎమ్మెల్యే ఆశయాలను తుంగలో తొక్కి సంబందిత ఎక్సైజ్ ,పోలీస్ అధికారులు మొక్కుబడిగా వ్యవహరిస్త బెల్టు షాపుల విషయంలోగానీ,కల్తీ మద్యం విక్రయాల్లో గానీ పాలుపంచుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా పరోక్షంగా కల్తీ మద్యం సిండికేట్ వ్యాపారులైన మర్రిగూడ సాయివైన్స్,ప్రసాద్ వైన్స్,లక్ష్మిదుర్గా వైన్స్‌లలో యజమానులు ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ అధికారులు తగిన నిఘా



పెట్టడంలో విఫలం అవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇంత జరుగుతున్నా పోలీసులు అధిక మొత్తంలో బెల్టు దుకాణాలపై దాడి చేస్తున్నట్లు నటించడం శోచనీయం.ఎక్సైజ్ అధికారులు మాత్రం అమాయక గిరిజన తండాల్లో దాడి చేయడం శోచనీయం.కోట్ల వ్యవహారంలో వ్యాపారస్తులలో కల్తీ మద్యం వ్యాపారస్తులతో ఇటీవల చండూరు,నాంపల్లి ప్రాంతాల అక్రమ కల్తీ వ్యాపారులు విజయవాడ అక్రమ వ్యాపారులతో కుమ్మక్కై నల్లగొండ పట్టణ గిడ్డంగుల మద్యం వ్యాపారులతో కుమ్మక్కవుతూ ఇటీవల నాంపల్లి,మర్రిగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువటువంటి వైన్‌షాపులకు పరోక్షంగా కల్తీ మవద్యం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దుష్టులను నల్లగొండ ఎస్పీ ఆధ్వర్యంలో అరెస్టు చేసిన విషయం నల్లగొండ,నాంపల్లి సర్కిల్ ప్రజలకు తెలిసింది.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్‌కంటే ముందు టిఆర్ఎస్ ప్రభుత్వంతో సహా అధికారులు గత రెండు మూడు సంవత్సరాలుగా కల్తీ మద్యం వ్యాపారంలో పాలు పంచుకోవడంతో అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఆసన్నమైంది.ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా కల్తీ మద్యం విక్రయించిన వైన్‌షాపులు ,బెల్టు షాపులను తక్షణం విచారణ చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

కొసమెరుపు: మర్రిగూడ మండల కేంద్రంలో ఒకే కాంపౌండ్‌వాల్‌లో 3 వైన్‌షాపులను నిర్వహించడంవల్ల కల్తీ మద్యం అమ్మడంలో యజమానులకు సానుకూలమైంది.ఎమ్మెల్యే ఆదేశాలమేరకు బెల్టు షాపులను నిరోధించడానికి ముందుగాఅక్కడున్న మూడు వైన్‌షాపులను శివన్నగూడ, మర్రిగూడ,లంకలపల్లి గ్రామాలకు వేరువేరుగా తరలించినట్లయితే ఎలాంటి ప్రమాదాలుగానీ,అక్రమాలుగానీ జరగవని మండల ప్రజలు,మందుబాబులు,ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కోరకుంటున్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త: బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆయన ఆధ్వర్యంలో 35వ బూత్‌లో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరయ్యారు.బిజెపి చేస్తున్న అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా పార్టీకి సేవ చేస్తానని పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు సుంకోజు భాస్కర్‌చారిని కండువాకప్పి పార్టీలోకి



ఆహ్వానించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ దేశంలో ప్రధాని చేస్తున్న సబ్కాబాతన,సబ్కా వికాస్,సబ్‌కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో గ్రామాలకు వెళ్లి బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.దేశంలో నరేంద్రమోడీ పాలన చూసి అన్ని పార్టీలోన వణుకు పుడుతుందని, బిజెపివైపు ఆకర్షితులై చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల వరకు పార్టీని మరింత బలోపేత చేసి రాష్ట్రంలో అధికారంలోకి తెస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కేంద్రం నిధులేతప్ప రాష్ట్ర నిధులు లేవని,కేంద్రం అందించే సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శివర్ల రమేష్‌యాదవ్,కుకుడపు రామకృష్ణ,వెన్నం శేఖర్,ఎండి జహంగీర్, లింగంపల్లి చంద్రప్రకాష్,కుంభం శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, శివకుమార్,అభినవ్,రాజు,వేణు, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

చండూరు,6ఏప్రిల్,ప్రభాతవార్త: చండూరు మున్సిపాలిటీలోగల అంగడిపేటలో అంగరంగవైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి చండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా,స్థానిక ప్రజలు,భక్తులు ,శ్రీ రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల కుమార్ దంపతులు,నేలపట్ల శ్రీధర్ దంపతులతోపాటు గ్రామ మాజీ సర్పంచ్ నల్లగంటవి మల్లేశం,చిలువేరు భిక్షపతి,శేఖర్, పెదగాని లక్ష్మయ్య,నకరికంటి లక్ష్మయ్య,గండు మల్లయ్య, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్కినేని గూడెం శ్రీరామనవమి వేడుకలు : అదేవిదంగా చండూరు మున్సిపాలిటీలోని



లక్కినేని గూడెం శ్రీరామనవమి వేడుకలు అంగరంగవైభంగా కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ నిర్మాణదాత బొక్క భీమ్‌రెడ్డి,మంజుల దంపతులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.చెరిపల్లి ప్రవీణ్‌శర్మ,పూజారి పున్న వేణు ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఈ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మున్సిపాలిటీ ప్రజలతోపాటు మహిళలు,రామభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవరెడ్డి,మాజీ చైర్మన్ చిలుకూరి శేఖర్‌రెడ్డి,సామ వెంకట్‌రెడ్డి, గౌరవ సభ్యులు కళ్లెం సురేందర్‌రెడ్డి,నల్ల కృష్ణయ్య,కారింగు శ్రీనివాసులు,చొప్పరి లింగయ్య,నల్ల యాదయ్య,పాశం వెంకట్‌రెడ్డి, సింగపురం సంజీవరెడ్డి,కారింగు రాజు,కాసాల మాధవరెడ్డి,కారింగు సాయి,పాశం నర్సిరెడ్డి, చొప్పరి నరసింహ ఎల్ఐసి,కళ్లెం సైదులురెడ్డి, ొప్పరి యాదయ్య,కారింగు చంద్రశేఖర్,జక్కలి నరేష్,సామ ప్రవీణ్‌రెడ్డి,యాస అమరేందర్‌రెడ్డి, పాశం శివారెడ్డి,సామ రాంరెడ్డి,కారింగు వినయ్,బస్సుల పరమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

కొండమల్లేపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త: శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవస్థానంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.మద్యాహ్నం భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణాన్ని తిలకించి,స్వామివారికి కట్న కానుకలు సమర్పించారు.భక్తులకు తీర్థ ప్రసాదలతోపాటుఅన్నప్రసాద వితరణ గావించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, డా.వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్,ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరు యుగేందర్‌రెడ్డి, ౯ గంధం సురేష్,ఊట్కురి వేమనరెడ్డి,పురోహితులు పాల గణపతి శర్మ,పాల సదాశివ శర్మ,దేరం ప్రకాష్ శర్మ, భక్తులు, పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం



కొండమల్లేపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం మండల కేంద్రంతోపాటు గుమ్మడవెల్లి,పెండ్లిపాకల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ రెండు పార్లమెంట్ సీట్లతో మొదలై నేడు వరుసగా మూడుసార్లు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘనత భాజపాదే అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుల బెజవాడ శేఖర్,మండల అధ్యక్షుడు డొడిగె సాంబశివగౌడ్,మాజీ ఎంపిటిసి చెన్నగోని శివగౌడ్,వరికుప్పల వెంకటయ్య, జంగిటి మల్లేష్,పేర్ల జితేందర్,తారయ్య,పాక నగేష్,నెల్లికంటి గోపి,అంజి,లక్ష్మణ్,చంద్రయ్య, పరమేష్,జహీర్,తదితరులు పాల్గొన్నారు.

## కమనీయంగా కళ్యాణం...ఒక్కటైన సీతారాములు





మునుగోడు,6ఏప్రిల్,ప్రభాతవార్త: అటు ఇటు ఎటు చూసినా భక్తజన సందోహం. ఆంతా రామనామస్మరణతో మారుమ్రోగిన చీకటిమామిడి గ్రామం.శ్రీరామనవమి సందర్భంగా చీకటిమామిడ గ్రామంలో స్వయంభు శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది.అత్యంత కమనీయంగా కళ్యాణం జరుగగా,.ఒక్కటైన సీతారాములను చూడడానికి వేలాది సంఖ్యలో భక్తులు నలుమూలలనుండి హాజరయ్యారు.సీతా సమేతంగా రాములవారిని ప్రత్యేక పల్లకిలో ఆలయద్వారంనుండి మేళతాళాలతో కళ్యాణమండపానికి తీసుకువచ్చి అత్యంత భక్తి శ్రద్ధలతో వేద పండితులు వేదమంత్రాలమద్య జిలకరబెల్లం అద్దగా,భక్తుల రామనామ స్మరణతో ఆ ప్రాంతం మారుమ్రోగిపోయింది.ముత్యాలు ,పగడాలు,పచ్చల హారంతో సీతారాములు వెలిగిపోయారు. కొలిచినవారికి కొంగు బంగారంగా నిలిచిన సీతారాములవారికి బంగారు ఆభరణాలు భక్తులు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలమద్య శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు.కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు శ్రీరామ ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు.ఎండను సైతం లెక్కచేయకుండా వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చల్లని మంచినీరు,మజ్జిగ ప్రసాదాలకు ఫ్రెండ్స్ యూత్ ,శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు.బ్రహ్మశ్రీ మాడ వెంకటరమణ శర్మ బృందం,నిత్య అర్చకులు కంచనపల్లి శ్రీనివాసచార్యులు పండితులచే ఈ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.కళ్యాణ ఘట్టానికి ముందుగానే ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,డిసిపిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. తదనంతరం గ్రామానికి చెందిన పగిళ్ల అయోధ్య లక్షల రూపాయలు ఖర్చుచేసి గోశాల ఏర్పాటు చేయగా,అట్టి గోశాలను గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల ఇంద్రరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,రామాలయ నిర్మాణదాతలు,ఆలయ బృందం,మాజీ ప్రజా ప్రతినిధులు ,భక్తులు, పాల్గొన్నారు.

## వరల్డ్ వీవర్స్ టాలెంట్‌షో

చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్మేడు సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులచే వరల్డ్ వీవర్స్ ఇంగ్లీష్ టాలెంట్‌షో కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జహంగీర్ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీఇ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్భుతమై ప్రతిభ కనబర్చడం జరిగిందన్నారు.విద్యార్తులు ఇంగ్లీష్‌లో చేసిన ప్రోగ్రాం అందరినీ మంత్రముగ్దుల్ని చేసిందని,వారు చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి జహంగీర్,బిల్డింగ్ ఓనర్ శేఖర్,మల్లెల సుధాకర్,బొడ్డు రవి, సత్యనారాయణ, జావీద్,సురేష్, ఉపాద్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## -పల్లకి మోసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త







శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాడవాలా కొలువుదీరినస్వామి వారి వేడుకలు పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగామంటపాలకు తరలించిన భక్తులు అభిజిత్ లగ్నంలో కళ్యాణ క్రతువు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో మజీద్‌లో ముస్లీంలు ప్రసాదాలు తయారు చేయగా మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అధ్వర్యంలో ముస్లీం సోదరులతో కలిసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎవరి మత అచారాలను వారు అచరిస్తూ ఇతర మతాలను గౌరవించే సంప్రదాయం భారతదేశంలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు మెడ సురేందర్‌రెడ్డి, సిద్దూనాయక్, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలోని శ్రీ సీ తా రా మ చ ం ద్ర స్వా మి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద సమర్పకులు గుడిపాటి నవీన్, మాజీ కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, కాంగ్రెస్ నాయకులు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని రెడ్డికాలనీలో కోదండరామాలయంలోఘనంగా సీతారాములు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, రేపాల పురుషోత్తంరెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, గార్లపాటి పండిట్‌రెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, సముద్రాలానకీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంలోని గీతామందిర్‌లో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యామహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బండారు కుశలయ్యదంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 42వ మాజీ కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ లేవుట్-2లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామకళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు పులిహోర, బెల్లంపానకం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతరబోయిన వెంకటయ్య, పల్లా శ్రీనివాస్, మల్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడవెల్లి అంజి, కొమ్ము కోటి, ఎస్‌కె మస్తాన్, రాచూరి బిక్షం, మహిళా నాయకురాలు శ్రీదేవి, భాస్కర్‌చారి, ఎల్ఐసి వెంకన్న, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగాతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మిర్యాలగూడ డిపో అవరణలో అదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అర్టీసి ఉద్యోగులు, ప్రయాణికులకుపులిహోర, బెల్లంపానకం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపనబోయిన శ్రీనివాస్, వలిశెట్టి శ్రీనివాస్, గోడ్డేటి సత్యనారాయణయాదవ్, కక్కిరేణి కళ్యాణ్‌కుమార్, టిఎస్‌రెడ్డి, జానపాటి మధుయాదవ్, అర్టీసి ఉద్యోగులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో సీతారాములకళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం యాదవ కాలనీలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగాశ్రీరాములు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పులిహోర, బెల్లంపానకంతీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త





సంస్థాన్‌నారాయణపురం మండలంలో శ్రీరామ పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. నారాయణపురంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా శ్రీరామ నవమి వేడుకలను మండలంలోని నారాయణపురం, జనగాం, గుజ్జ, వావిళ్లపల్లి, రాచకొండ, గుడిమల్కాపురం, పుర్లకుంట తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పున నిర్మాణానికి సహకరించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్-స్వాతి దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆయా గ్రామాల్లోని కల్యాణోత్సవాల మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రాత్రి సమయంలో ప్రత్యేకంగా అలంకరించిన రథాలపై ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టింపజేసి ఊరేగింపులు నిర్వహించారు.

# వైభవంగా రాములోడి కల్యాణ వేడుకలు

చౌటుప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త





చౌటుప్పల్‌లో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఆర్టీసి బస్టాండ్ ఖాళీ ప్రాంతంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఎటు చూసినా పోటెత్తిన భక్తజన జయజయ ధ్వనులు, వేద పండితుల మంత్రోత్చరణల మధ్య శ్రీరామచంద్రుడు సీతమ్మ మెడలో మాంగళ్యదారణ గావించారు. ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో వేలాది మంది భక్తులు కల్యాణాన్ని తిలకించి పరవసించి పోయారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణ భక్తజనంతో పులకించింది. రెండో భద్రా ద్రిగా, నల్లగొండ తర్వాత అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు చౌటుప్పల్‌లో నిర్వహించడం ప్రసిద్ది గాంచింది. సాంప్రదాయ బద్దంగా తలంబ్రాల ఊరేగింపు, ఎదుర్కోళ్ల అనంతరం కల్యాణ పందిరికి సీతారాములను తోడ్కోని వచ్చారు. ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి-సంధ్యారాణిల దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం కడు కమనీయంగా జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, చైర్మన్ బొబ్బిళ్ల మురళి-సంధ్యారాణి, దంపతులు శాస్త్రోక్తంగా కన్యాదానం గావించారు. కల్యాల వేడుకలకు ముఖ్య అతిధులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆయన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్‌రెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొని పట్టు వస్త్రాలు తలంబ్రాలను అందజేశారు. పుస్తె, మెట్టెలను ముటుకుల్లోజు బాలరాజు బహుకరించారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణ పందిరిలో పట్టు వస్త్రాలతో సీతారాములు దేదీప్య మానంగా వెలిగిపోతూ కల్యాణాన్ని జరుపుకున్నారు. దీన్ని తిలకించిన భక్తజనం వెయ్యి కళ్లు చాలవన్న రీతిలో పరవసించి పోయారు. ఉత్సవాల సందర్బంగా చిన్నారుల కళా నృత్యాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, ఆలయ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, ఆలయ మాజీ అధ్యక్షులు డా॥రావుల మాధవరెడ్డి, దేవరపల్లి గోరవ్ధన్‌రెడ్డి, బడుగు మాణిక్యం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర్లు కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఉబ్బు వెంటకయ్య, సందగళ్ల విజయ సతీష్, బండమీది మల్లేశం, నాయకులు ముత్యాల మోహన్‌రెడ్డి, పాలగుడు వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, కాసుల వెంకటేశం, ఊడుగు వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల శ్రీరాములు, దాచెపల్లి రాజు, విజయ్, శ్రీనివాస్, ఆకుల ఇ ంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, చింతల తిరుమల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, పల్తం గంగరాములు, ఉప్పల కృష్ణగుప్తా, గుజ్జుల రవీందర్‌రెడ్డి, చెవ్వగోని వెంకటేశం, కుక్కల నర్సింహా, కాసుల వెంకటేశం, ఊడుగు మల్లేశం, డాకోజు యాదగిరి, నల్ల పర్వతాలు, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్ కెవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజులలు పాల్గొనగా, ఆలయ ప్రధాన అర్చకుడు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది క్రిష్ణకిషోర్‌ల ఆధ్వర్యంలో వేద పండితులు కల్యాణాన్ని గావించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గరిడేపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

*గరిడేపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో స్థానిక కోదండరామస్వామి దేవాలయం లోని కళ్యాణ మండపంలో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు చేపట్టారు. గత వారం రోజులుగా మహిళా భక్తులు గోటి తలంబ్రాలు తయారు చేశారు. గోటి తలంబ్రాలతో కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ



ఏడాది ఎన్నడూ లేనివిధంగా గోటి తలంబ్రాలు తయారు చేయటం పసుపు కుట్టడం కల్యాణానికి ముందు రోజు స్వామివారికి సమర్పించే పూలదండలు పసుపు కుంకుమ తదితర వస్తువులను ఊరేగించి ఆలయానికి చేర్చారు. వేసవికాలం కావడంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీటితోపాటు చల్లని మజ్జిగ అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ



దంపతులు పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి సుజాత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు

## జై శ్రీరామ్ నామస్మరణతో మారు మోగిన కళ్యాణ వేదికలు

*కోదాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:*

ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు దేవాలయాలలో మండల పరిధిలోని పలు



గ్రామాలలో సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. జై శ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ శ్రీరాముడి నినాదాలతో కళ్యాణ ప్రాంగణం మారు మోగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ



మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పానకం, తీర్థప్రసాదాలను స్వీకరించారు. పట్టణంలోని అనంతగిరి రోడ్డులో శ్రీ గుంటి రఘునాథ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తజన సందోహం లో కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి కోదాడ పరిసర ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తారు. వేద పండితులు పవనాచార్యులు, నలాన్ చక్రవర్తుల రాఘవాచార్యుల వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించి ధన్యులయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గునుగుంట్ల రంగయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, ఆధారపు మధు, ఈవో చలపతి, ఎస్ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీరంగాపురం లో సీతారామ కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు కల్యాణోత్సవాల్లో ముఖ్య అతిథిగా హాజరైన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ శ్రీరాముని సిద్ధాంతాలైన ఏకపత్నీ వ్రతం, తల్లిదండ్రుల మాటలను శిరసావహించడం, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోవడం తదితర మంచి గుణాలను పాటిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. శ్రీరంగాపురం, తదితర గ్రామాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో అన్నదానాలు, పులిహోర, పానకం తదితర ప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమాలలో శ్రీరంగాపురం దేవాలయ చైర్మన్ కుర్రి గోపయ్య, వైస్ చైర్మన్లు చిత్తలూరి వెంకటేశ్వర్లు, శిరం శెట్టి వెంకటేశ్వర్లు, వంగవీటి



శ్రీనివాసరావు, అవిరె వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, లింగయ్య, చంద్రయ్య, బొలిశెట్టి రాము, వెంకటనారాయణ, వేమూరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలో.....

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ గ్రామాల్లో ఆకాశ మంత పందిరి వేసి రాములోరి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. గ్రామాల్లో రామాలయాలు విద్యుత్ కాంతులతో మామిడి తోరణాలతో ఆలయాలను అలంకరించి కళ్యాణ మహోత్సవాలను నిర్వహించుకున్నారు. రెడ్లకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన రాములవారి కల్యాణానికి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు రంగారావు హాజరై కళ్యాణ తిలకించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాదినేని లీలా అప్పారావు, ఎర్రని బాబు, మల్లెల పుల్లయ్య, కనగాల నాగేశ్వరరావు, మల్లెల బ్రహ్మయ్య, వేమూరి విద్యాసాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గంగవరపు లక్ష్మణరావు ఆధ్వర్యంలోని శ్రీరామ యూత్ కమిటీ వారు కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ పులిహోర, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెల ప్రసాద్, కునుగుంట్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ సంఘటనలో వాస్తవాలు బయటికి తీయాలి

*మునగాల ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

ముకుందాపురం గ్రామంల శనివారం విద్యుత్ ఘూతానికి గురైన గ్రామ మాజీ సర్పంచ్ ముస్కుల సైదిరెడ్డి ప్రమాద సంఘటనలో హత్యాయత్నం కుట్ర కోణం దాగి ఉందా అనే విషయంపై పోలీస్ శాఖ వాస్తవాలను నెగ్గ తేల్చి తక్షణమే దోషులను గుర్తించి శిక్షి ంచాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు పందిరి నాగిరెడ్డి డిమాండ్ చేశారు, ఆదివారం విలేకరుల సమావేశంలోమాట్లాడుతూఈ సంఘట నతో గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ వచ్చిసంఘటన ప్రదేశంలో తిరిగి వాస్తవాన్ని పసిగట్టలేక పోయిందన్నారు. ఎలాంటి రాజకీయాలు ఘర్షణలు లేకుండా ప్రజలంతా శాంతి యుతంగాఉంటే ఇలాంటి సంఘటనలతో అశాంతి వాతావరణం తో రాజకీయ ఘర్షణలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో పోలీసులరాకతో సమస్యత్మక గ్రామంగా ముకుందా పురం గ్రామం మండలంలో ఒక చర్చనీయా అంశంగానేడు తెరపైకి రావడం అత్యంత బాధాకరమని, సంఘటనకు కారణమైన దోషులు



ఎంతటి వారైనా రాజకీయాలకు అతీతంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ సంఘటనపై త్వరలో ఎస్పీ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి లను కలుస్తామని తెలిపారు, దోషులను గుర్తించి కఠినంగా శిక్షి ంచేంతవరకు ప్రజలంతా సయామనంతో ఉండాలని వారు కోరారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



*మఠంపల్లి. ఏప్రిల్ 06 ప్రభాతవార్త.*

మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగ జరుపుకున్నారు మండలంలోని రఘునాథపాలెం , గుండ్లపల్లి, పెదవీడు మట్టపల్లి చౌటపల్లి యాతవాకిళ్ళ వరదాపురం గ్రామాలలోని రామాలయాలతో పాటు మఠంపల్లి మండల కేంద్రంలోని జి ఎస్ రెడ్డి కాలనీలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి శ్రీరాముడు సీతాదేవి కల్యాణ తంతు కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు వందలాదిగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి తరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి ప్రారంభించారు అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు సాయంత్రం స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమాలలో రామాలయ కమిటీ అధ్యక్షుడు తవిడ బోయిన జోష్ కర్నేవెంకటేశ్వర్ల బొడ్డు వీరయ్య చాగంటి పుల్లయ్య చాగంటి శివ, గోపి గుర్రం మట్టా రెడ్డి గాయం రామచంద్రారెడ్డి వల్లపు దాసు మహేష్ మల్లికంటి బుచ్చయ్య రామారావు కండే వెంకన్న రామచంద్రయ్య జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## వాయిల సింగారంలో అన్నదానం

*అనంతగిరి ఏప్రిల్ 06 ప్రభాత వార్త:*

శ్రీ రామ నవమి పురస్కరించుకొని మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర డెలికెట్ నాయకులు చింతకుంట్ల లక్షి ్మ నారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ముఖ్యాతిథులుగా హాజరై సీతారామ కళ్యాణం తికలించి పూజలు నిర్వహించిన అనంతరం అన్న వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.ప్రజలందరికీ శ్రీసీతారాముల అనుగ్రహం లభించాలని అభిలషించారు.సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు.రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదు,అబద్ధం ఆడలేదు,ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అన్నారు.ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని కాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కంటు వేణు,రామారావు,బురా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువ గా సీతారాముల కల్యాణం

*మునగాల ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. శ్రీరామ నవమి వేడు కలను పురస్కరిం చుకుని మండల కేంద్రం లోని రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం చేశారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు మధ్య వేదమంత్రా పండితో చరణ మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయం రమణీయంగా నిర్వహించారు. కళ్యాణం లో భాగంగా ఎస్సై బి ప్రవీణ్ కుమార్ దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త నల్లపాటి శ్రీనివాస్ కుమార్తె అల్లుడు శ్రీరామ్ నాగసంతోషి కృష్ణ నీహార్ దంపతులు పీటల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. అనంతరం మునగాలలో ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి వేలాద్రి హైమావతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం స్వామివారిని గ్రామ పురవీధుల తిప్పుతూ గడపగడప పూజలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ దేవినేని. సీతారామయ్య,శాఖమూడి. అప్పారావు,నల్లపాటి శ్రీనివాస్,కందిబండ సత్యనారాయణ, కొప్పుల జైపాల్ రెడ్డి,కాసర్ల కోటేశ్వరరావు,కాసర్ల శ్రీనివాస్, కొల్లిశెట్టి. బుచ్చి పాపయ్య వెనేపల్లి. వీరబాబు, శెట్టి గిరి,కొమ్ము .ఈదారావు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు .

## కన్నుల పండుగలా శ్రీరామ నవమి వేడుకలు.

*మాడుగులపల్లి, ఏప్రిల్ 06ప్రభాత వార్త*

మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా ఆదివారం భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు ఆలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసి ఆలయకమిటి సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ ఏర్పాట్లలో భాగంగా సీతా సమేతుడైన శ్రీరామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు భాజా భజంత్రీలు వేదమంత్రాలు ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు మండల పరిధిలోని పలు గ్రామాలలో రాములోరి కళ్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారూ ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఈ సందర్భంగా తోపుచర్ల ఎరెడ్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఇందుగుల గ్రామంలో శ్రీ రామ నవమి వేడుకలను, కళ్ళు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమం లో కట్టా శ్రీనివాస్ రెడ్డి, గవ్వ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా శ్రీనివాస్ రెడ్డి పందిరి యాదయ్య తాందేర్పల్లి నాగరాజు, గుడిపాటి శ్రీను జె పి ఎస్ పాల్గొన్నారు,ఇసుక బావి గూడెం లో, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,నిమ్మల నవీన్ రెడ్డి, ముళ్లా శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మల్లా రెడ్డి అమృత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్వల



పాలెం గ్రమంలో,శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించ గా, కార్యక్రమం లో అన్నదాత రామగిరి నాగేశ్వర్ రావు, పొనుగోటి చొక్కారావు, నాంపల్లి సత్యం, తమ్మీ నవీన్, మాజీ సర్పంచ్ సైదులు, కేసాని పూర్ణయ్య, నాంపల్లి జగన్ ఫర్టిలైజర్ శ్రీను, మొదలగు వారు పాల్గొన్నారు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు,మాడుగులపల్లి, కుక్కడం గ్రామాలలో, గడ్డం శ్యాంసుందర్ రెడ్డి ఒంటెద్దు సైదిరెడ్డి రాచూరి రవికుమార్ బిక్షం రెడ్డి కేతనపల్లి ఎల్లారెడ్డి మంచి కంటి నాగిరెడ్డి తంగెళ్ల సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మాడుగులపల్లి, ఏప్రిల్ 06ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం నందు బీజేపీ(భారతీయ జనతా పార్టీ ) 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆద్వార్యంలో నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి మండల ఇంచార్జి షేక్ బాబ ముఖ్య అతిథిగా విచ్చేసినారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ భారత దేశంలోప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోని ప్రపంచం గర్వించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నర్సింహా బీజేవైఎం అసెంబ్లీ కన్వెనర్(సాగర్)కడియం సైదులుమండల మహిళా మోర్చా



అధ్యక్షురాలు జక్క ఇందిర, మండల నాయకులు పొలగాని ప్రభాకర్ బాల్నే కృష్ణారెడ్డి దాసరి నాగరాజు రాచకొండ దశరథ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డివీరబోయిన సైదులు వేముల లక్ష్మన్ మేదరపు విద్యాసాగర్ రెడ్డి చిలుముల శ్రీనివాస్ రెడ్డి దారమళ్ళ నాగరాజు బూత్ అధ్యక్షులు వంగూరి కోటేష్ చిమట మహేష్ వై.సాయిరెడ్డి ఎ. శ్రీకాంత్ రెడ్డి కె.యాదగిరి రెడ్డి సైదులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మునుగోటి

*మాడుగులపల్లి, ఏప్రిల్ 06ప్రభాత వార్త*



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ను, మాడుగులపల్లి మండల కేంద్రం లో మర్యాద పూర్వకంగా కలసి, మండలంలోని కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పలు అంశాలను వివరించినట్లు, మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి ఆరాతీసినట్లు తెలిపిన, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మునుగోటి యాదగిరి. ఎమ్మెల్సీ గా ఎన్నికైన శంకర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేవేంద్రమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే ఘన నివాళి

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గంట్ల బుగ్గారెడ్డి మాతృమూర్తి గంట్ల దేవేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆగ్రామంలోని దేవేంద్రమ్మ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, నాయకులు బత్తుల దయాకర్ రెడ్డి, తెల్సూరి సైదులు, పొట్టపల్లి రవి, ఏర్పుల నరసింహ, సాగర్ల నాగరాజు, మునుకుంట్ల భిక్షం, నాగంపల్లి కిషోర్ కుమార్, కురు యాదయ్య, గంటల పుల్లారెడ్డి, ఏర్పుల వెంకన్న తదితరులున్నారు.



## రాముడు.. ధర్మపరిరక్షకుడు

### రాములోరి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల దంపతులు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త*



:ధర్మాన్ని పరిరక్షి ంచే విషయంలో రాముడిని మించిన దేవుడు లేడని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని రామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం కల్యాణం జరిపించారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. నాయకులు, నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కల్యాణం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామచంద్ర స్వామి వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. సీతారాముల పవిత్ర బంధం భవిష్యత్ తరాలకు ఆదర్శమని, రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. ఈకార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య, వడ్డేపల్లి శ్రీశైలం, పజ్జూరి అజయ్ కుమార్, గుడిపాటి లక్ష్మీ నరసింహ, గోపగోని రాజు, చికిలంమెట్ల సైదులు, లింగారెడ్డి, నకిరేకంటి అంజయ్య, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన అదివారం మిర్యాలగూడ మండలం దుబ్బతండాలోజరిగింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందినమాలోతు బద్రునాయక్(60) అనే వ్యక్తి శ్రీనివాస్‌నగర్ గ్రామ శివారులోని మాలోతు బాలు పొలం వద్దకు పచ్చిగడ్డి కోసేందుకు వెళ్లి పొలంలోని బోరుబావి వద్ద పచ్చిగడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు కొడవలి బోరు మోటర్ కరెంట్ వైర్‌కు తగిలి విద్యుత్‌షాక్‌తోమృతి చెందాడు.మృతుని కుమారుడు మాలోతు లచ్చు సాథ్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ పేర్కొన్నారు.

## ఊరువాడల్లో రాములోరి కళ్యాణ వేడుకలు.

*... త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయం తో పాటు, , పెద్ద దేవులపల్లి , బాబుసాయిపేట, కంపాలపల్లి, కామారెడ్డి గూడెం తదితర గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణ వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాములోరి కల్యాణ వేడుకలను ఊరు వాడ ప్రజలందరూ వీక్షి ంచారు. లోక్యా తండాలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి దంపతులతో పాటు, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి కవిత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే జయ వీర్ రాక

*త్రిపురారం. ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయ వీర్ రెడ్డి సోమవారం మండలంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని మాటూరు గ్రామంలో నూతనంగా నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం తోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించ నున్నట్లు తెలిపారు. అదే విధంగా డొంకతండా,త్రిపురారం, పెద్దదేవలపల్లి గ్రామాలలో ఐకెపి, పా క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున అందరూ హాజరు కావాలన్నారు.

## ఒంటెద్దు పోకడలకు స్వస్తి పలకాలంటు పెద్దలకు పిర్యాదు.

*మాడుగులపల్లి, ఏప్రిల్ 06ప్రభాత వార్త.*

మండల కాంగ్రెస్ పార్టీలో, స్వపక్షం లో, విపక్షం స్వరాలు రోజు రోజు కు పెరుగు తున్నాయని, దీన్ని కాంగ్రెస్ పెద్దలు గుర్తించి ఆదిలోనే పరిష్కరించాలని లేని పక్షం లో, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి, తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ పదవులను ఆశిస్తున్న ఆశవాహులు వాపోతున్నారు. అధిష్టానం కళ్ళు తెరవక పోతే, విపక్షం కంటే స్వపక్షం తోనే ఎక్కువ ప్రమాదం పొంచి ఉందని పార్టీలో క్యాడర్ ఆందోళన చెందుతున్నట్లు కొందరు వాపోతున్నారు.

## లోకకళ్యాణాన్ని కాంక్షిస్తూ రాములోరి కళ్యాణం..



*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్06,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ-మాచవరం, కరక్కాయల గూడెం, వేపలసింగారం గ్రామాలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం ఉతవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని సీతారాముల ఆలయాలల్లో ఉదయం నుండి రాములోరు సీతమ్మకి, అంజనేయస్వామికి భక్తులు విశేషపూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద పెద్దఎత్తున కోలాట ప్రదర్శనలు సాంస్క ృతిక కార్యక్రమాలను శోభాయమానంగా నిర్వహించారు. ,మాంగల్యపూజ,సీతాదేవికి మాంగ ల్యధా రణ,తలంబ్రాలు శాస్త్రోక్తకంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందజేశారు. బూరుగడ్డ-మాచవరం గ్రామంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు,యరగాని గురవయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*హుజూర్‌నగర్ రూరల్ ,ఏప్రిల్ 06,ప్రభాతవార్త:*



అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏస్ ఐ ముత్తయ్య తెలిపారు . ఏస్ ఐ వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బొడ్డు వెంకటేశ్వర్లు మండలంలోని వేములూరి వాగు నుండి అక్రమముగా ఇసుక రవాణా చేస్తుండగా శ్రీనివాసపురం గ్రామశివారు లో పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏస్ ఐ ముత్తయ్య తెలిపారు.

## అవినీతి రహిత పాలన చేస్తున్న మోడీ



*నేరేడుచర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతిరహిత పాలన అందజేస్తూ ప్రపంచంలోనే భారతదేశం ఆదర్శంగా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు ఆదివారం నేరేడుచర్లలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూదేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని అన్నారు, భవిష్యత్తులో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ ,గరిడేపల్లి, పాలకవీడు మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరినాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సంకలమర్ది సత్యనారాయణరెడ్డి, పార్థన బోయినవిజయ్, బిజెపి నాయకులు బాల వెంకటేశ్వర్లు తాళ్లూరి రమేష్, జూలూరి అశోక్, పోకల వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, జెనిగల శ్రీను, మెట్టు మధు, సోమయ్య, తాళ్లనరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగయ్య, శంకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, కాలంనాగయ్య, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాములోరి కళ్యాణం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాత వార్త:*

గోవిందాపు రంలో గల శ్రీ అభయాంజ నేయ స్వా మి దేవాలయంలో శ్రీ రామ నవమి పండుగ వేడుకలు అశేష భక్త జన సందోహం మధ్య నిర్వహించారు. అర్చకులు నరిగిరి నా ధుని రంగభట్టా చార్యులు వేద మంత్రా లతో సీతారాముల కళ్యాణం వేడుక తంతు ఘనంగా నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు, బెల్లం పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, పిచ్చయ్య పల్నాటి అంజి రెడ్డి, కోలపాటి రంగయ్య గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుర్రం వెంకట రెడ్డి కోల వెంకట్ నారాయణ, శ్రీనివాస్, గొర్రె వీరబాబు నాగే శ్వరరావు, రామ్మూర్తి, రమేష్ రా ములు, సురేష్ పాల్గొన్నారు.

## కమనీయం, రమణీయం శ్రీసీతారాముల కళ్యాణం



*నేరేడుచర్ల టౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

వేద పండితుల వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నేరేడుచర్ల పట్టణము మండలంలో దేవాలయాలలో వీధులలో అత్యంత కమనీయంగా రమణీయంగా నిర్వహించారు, నేరేడుచర్లలో శ్రీ కోదండ రామాలయం ఆవరణలో, అయోధ్య రామాలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, విద్యానగర్, పాత నేరేడుచర్ల ,కమలానగర్, శివాజీ నగర్, రామాపురం, మండలంలోని దిర్శించర్ల ,కందుల వారి గూడెం, పెంచికలదిన్నె, కల్లూరు, మేడారం, దాచారం తదితర గ్రామాల్లో ఆలయాల్లో ప్రత్యేకంగా పూలమాలలతో అలంకరించి వేదమంత్రాలు మధ్య మేళ తాళాలతో జైశ్రీరామ్ నినాదాలతో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు, ఆయా కళ్యాణ మహోత్సవాల వద్ద ఎండ వేడిమి తట్టుకోవడానికి భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందించారు, ఆయా ఆలయ కమిటీలు బెల్లం పానకం ,వడపప్పు పంపిణీ చేసి అనంతరం అన్నదానాలను నిర్వహించారు, సాయంత్రం ప్రత్యేకంగా పూలమాలలతో విద్యుత్ దీపాలతో అలంకరించిన ట్రాక్టర్ పై సీతారాములను వీధివీధిన ఊరేగింపు చేశారు, భక్తుల కావలసిన ఏర్పాట్లను ఆయా కమిటీలు పర్యవేక్షి ంచారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు

## ఘనంగా కార్మిక నాయకుడు రణదీవే వర్ధంతి




*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :*

బొంబాయిలో ని వస్త్ర కార్మికుల కామ్‌గర్ యూనియన్ తో అలాగే రైల్వే కార్మికుల పోరాటాలలో తనదైన గుర్తింపును పొందిన జాతీయ కార్మిక నాయకుడు సిఐటియు కార్మిక విభాగం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ రణదీవే వర్ధంతిని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ టౌన్ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు ఘనంగా నిర్వహిం చారు. సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రణదీవే చిత్రపటానికి శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను, యల్క సోమ య్య గౌడ్ లు మాట్లాడుతూ స్వాతం త్రానికి పూర్వమే దేశంలో 1946 సంవ త్సరం ఫిబ్రవరి లో నావికాదళ తిరుగు బాటుకు మద్దతుగా సార్వత్రిక సమ్మె ను నిర్వహించడంలో రణదివే ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటం వంటి విప్లవాత్మక తిరుగు బాట్ల తో నిర్బంధ జైలు జీవితం గడి పిన అనేక మంది ప్రముఖ కమ్యూని స్ట్ నాయకులలో రణదివే ఒకరని తెలి పారు.1970 మే 28-31 లో వరకు కలకత్తా లో జరిగిన సెంటర్ ఆఫ్ ఇండి యన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) వ్యవస్థాపక సమావేశం లో రణదివే అధ్యక్షుడిగా ఎన్నికై కార్మికుల అభి వృద్ధి సంక్షేమం కోసం అనేక పోరాటా లలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. వారి ఆశ సాధన కొరకు సిఐ టియు అండతో అన్ని వర్గాల కార్మిక హక్కుల పరిరక్షణ పోరా టాలకు నిరం తరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కొమర రాజు, పల్లపు రామకృష్ణ, షేక్ నాగు ల్ మీరా, నకిరే కంటి అశోక్, ఉప్పుతల రామకృష్ణ, వేముల నాగమ్మ, రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ నాయకులు తిరపయ్య మల్లయ్య, నాగేశ్వరరావు వెంక టేశ్వ ర్లు, సైదులు పాల్గొన్నారు.






## దేశ భద్రత, అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



భారతదేశ అభివృద్ధి, భద్రత బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొండా హరీష్ గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని 15వ వార్డులో భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధి కారంలో ఉన్న బిజెపి ప్రభుత ్వం దేశవ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేస్తూ ఒకే దేశం, ఒకే ఎన్నికలు వంటి కార్యక్రమాలతో అభివృద్ధిలో దూసుకెళు తుందని అన్నారు. ఒకనాడు కేవలం 2 ఎంపి సీట్లతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు అధికారంలోకి వచే ్చలా ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. రాబో యే రోజుల్లో తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి వసు ్తందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పులి నర్సి ంహారావు,నాయకులు గుండా గోపి,మేళ్లచెరువు లక్ష ్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



హు జూ ర్ న గ ర్ పట్టణంలోని శ్రీవేణు గోపాల సీతారామచం ద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారా ముల కల్యాణం అత్యం త వైభవోపేతంగా మంగళ వాయిద్యా లతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది నారపురాజు శ్రీనివాసరావు అనురాధ దంపతులచే వారి ఇంటి నుంచి తెచ్చిన తలంబ్రాలను తెచ్చి పీటలపై ఆశీనులై సీతారామ కల్యాణం శా స్త్రోక్తంగా, కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం నివేదన, నీరాజన మ ంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగం జరిగింది. కల్యాణం అనంతరం సీతారాముల దేవతామూర్తులను హనుమంతు వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరగిరినాధుని రాఘవాచార్యులు,రంగభట్టరాచార్యులు,ముడుంబై వెంకట అప్పలాచార్యులు,రామకృష్ణమాచార్యులు,బాచిమంచి చంద్రశే ఖరశర్మ,కోటా సూర్యప్రకాశరావు,కెవిఎన్.మూర్తి,పొనుగుపాటి అశోక్,పులిచింతల నారాయణరెడ్డి,దేవరం రవీందర్‌రెడ్డి,వెన్న పద్మ,వంకాయల పద్మ,పశ్య పిచ ్చమ్మ,గర్రె భారతమ్మ,అట్లూరి మంజుల,రాంశెట్టి రాము,ముడుంబై శ్రీనివాసాచార్యులు,పట్టణ పుర ప్రముఖులు, అశేష భక్తులు పాల్గొన్నారు.

## విద్యతో ఉన్నత స్థానానికి ఎదగాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*




ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్యాబు ద్ధులు నేర్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని సిఐ జి.చర మం దరాజు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని భవిత టాలెంట్ పాఠశాల వార్షికోత్స వంలో మాట్లాడుతూ విద్యార్థు లకు చదువుతోపాటు క్రమశిక్షణ, సామాజిక అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలో గొప్ప గొప్ప వ్యక్తులుగా ఉన్న ప్రతి ఒక ్కరికి విద్య ద్వారానే గుర్తింపు లభించిందని అన్నారు. యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు, స్నేహితులకు దూరంగా ఉండి ఉపాధ్యా యులు, తల్లిదండ్రుల యొక్క ఆశయాలనునెరవేర్చి గుర్తింపు పొందాలని కోరారు. ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకునా ్నయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ ్య,ఉపాధ్యాయులు సునీత,నాగవీర, శిరీష,వెంకటరమణ,ఫాతిమ,నహీదా,విజయలక్ష్మి,ౌ సైదయ ్య

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**తుర్కపల్లి ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఉదయం కళ్యాణమూర్తులకు అభిషేకాలు నిర్వహించి అనంతరం ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కలు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, ప్రేమ్ కిషోర్ పాండే, రఘురాములు ,దేవాలయ చైర్మన్ కందుకూరి చలమయ్య, బోరెడ్డి రామిరెడ్డి, పడాల చంద్రం, కళాసికం అమరేందర్ ,ఆకుల దేవయ్య,



పడాల శ్రీనివాస్ అడ్వకేట్ ,బిజెపి పడాల శ్రీనివాస్, పెండెం బాల్ నర్సయ్య,పడాల శ్రీకాంత్, పెండెం రవి, పెండెం శ్రీనివాస్, డాక్టర్ చెన్నకిష్టయ్య, ఆదిమూలం అంజయ్య, దుగ్యాల రవి కుమార్, కళాసికం జగదీష్, ఇమ్మడి సంతోష్, ఆకుల సిద్దులు, ఆదిమూలం సురేష్ ,సందీప్ చారి, ఆకుల సాయిరాం, మడిగే వెంకటస్వామి , పసుల నరసింహులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రాజపేట మండలంలో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టి 45 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జెండా ఆవిష్కరణ చేసి, స్వీట్లు పంచుకొని, బాణాసంచాలు పేల్చి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రము ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు సమయంలో రెండు ఎంపీ సీట్లు ఉండగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ విస్తరించిందంటే వాజుపేయ్, అద్వానీ, మురళి మనోహర్ జోషి, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లాంటి సీనియర్ నాయకుల త్యాగాల ఫలితమే అంటూ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవిర్భావ దినోత్సవ జిల్లా కోకన్వీనర్ కాయితీ బాలిరెడ్డి, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి,గాండ్ల నర్సింగరావు, బూర్గు శేకర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్, శీలం పాపిరెడ్డి,ఆవిర్భావ దినోత్సవ మండల కన్వీనర్



మెండు భగవాన్ రెడ్డి, కోకన్వీనర్లు ఐరేణి శ్రీధర్, ముత్యం రాజు, గుజ్జ రామచంద్రం, మేడబోయిన శివరములు, భూక్య శ్రీను నాయక్, సిద్దుల రాము, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాజపేటలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సీతారాముల కల్యాణం

**రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఘనంగా జరిగిన ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం భద్రాద్రి వేడుకలను తలపించాయి. ఆలయాన్ని పూలమాలలో పచ్చని తోరణాలు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి పుణ్య దంపతులు ఈ వేడుకల్లో పాల్గొనగా, ఆలయ ట్రస్ట్ సభ్యులు మార్త వెంకటేశం కవిత, నమిల కేదారి నర్సమ్మ, నాల్ల శేఖర్ పద్మ, రంగ నర్సింలు లక్ష్మి, గుండెపురి నగేష్ నర్సింలు, కైరం కొండ సునీల్ కుమార్ భావన పుణ్య దంపతులు కళ్యాణ తంతులో పాల్గొన్నారు. మొదటగా ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మంత్రోచ్చారణలు పూజా కార్యక్రమాలు నిర్వహించగా కళ్యాణ ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. జన్యోపవేతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వడిబియ్యం సమర్పణ ముఖ్య ఘట్టాల విశేషాలను ఆలయ అర్చక స్వాములు భక్తులకు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ వేదాశీర్వచన కార్యక్రమాలు జరిగాయి. అన్నప్రసాద వితరణ దాత చల్లూరు గోశాలకు చెందిన పూనం భక్తులకు అందజేయగా



కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. పాల్గొన్న అన్నప్రసాద దాత పూనమ్ ను ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభ రాణి దంపతులు సత్కరించి ప్రత్యేకంగా జ్ఞాపిక అందజేశారు. పాల్గొన్న భక్తజనులు జన్మధన్యంగా భావించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు భక్తులు పలువురు ప్రముఖులు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాంచారి పేట గ్రామంలో అగ్ని ప్రమాదం

**మోటకొండూర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల యాదయ్య తండ్రి పాపయ్య వ్యవసాయ భూమిలో మంటలు చెలరేగాయి.వెంటనే స్థానికులు పోలీసులకు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో స్థానిక పోలీసు సిబ్బంది,ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని,మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని తెలిపారు

# బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు సత్కారం

**రాజాపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

రాజాపేట పట్టణానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను ఆదివారం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పురగిర క్షత్రియ కులస్తులు సత్కరించారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగగా పురగిర క్షత్రియ కులస్తులు గ్రామంలోని ఇతర కులాలకు చెందినవారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నప్రసాదం జరిపారు. మంచాల భద్రయ్య, మాడిశెట్టి సత్యనారాయణ, సోమసాని రాజమల్లయ్య ఇతర నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేయండి

**ుమోటకొండూర్ ఏప్రిల్ 6 ప్రభాత వార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 3 వ మహాసభ ఈ నెల 15 న మోటకొండూర్‌లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏ ఐ టీ యూ సీ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణపిలుపునిచ్చారు.ఆయన ఆదివా రం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శిం చారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగాబోలగాని సత్యనారాయణ, సలహాదారులుగా గాదెగాని మాణిక్యం ,అధ్యక్షులుగా కొల్లూరి మల్లేష్ ,ఉపాధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, నల్ల రఘు ,ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్,సహాయ కార్యదర్శి బోట్ల జహంగీర్, గువ్వా వెంకన్న ,కోశాధికారి పసుపుల నర్సింహా లతో పాటు 11మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎండీ ఇమ్రాన్, భవన నిర్మాణ కార్మిక సన్నఘ జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,

# యాదగిరి గుట్ట వార్త

# బహదూర్ పేట నూతన పూజారి గా కుళ్ళ సిద్దులు (బయ్యా )

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం లో బీరప్ప గుడి ఆవరణం లో ఆదివారం కురుమ లు పూజారి గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన పూజారి గా కుళ్ళ సిద్దులు (బయ్యా ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కురుమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనం గా శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజి పూజారి కుళ్ళ సత్తయ్య, సాయిలు, మల్లయ్య, రాంనర్సయ్య,బుచ్చయ్య, సత్తయ్య,వెంకటేష్,సిద్దులు, వెంకటేష్,జహంగీర్,భాస్కర్, శ్రీనివాస్,మహేష్, మధు, పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



భ్హారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని టంగుటూరు కొలనుపాక గ్రామంలో పార్టీ జెండాను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా బిజెపి పార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పేద ప్రజల కోసం దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజెపి పార్టీ తోనె సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు ప్రత్యామ్నామం బిజెపి పార్టీ అని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మొర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారికృష్ణ జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్ మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు నాయకులు అంకం రాజు మిట్టపల్లి భాస్కర్ తెరల నరసింహులు వడ్డేపల్లి కిషన్ ఆవునురి సాయినాథ్ సందీప్ ముదిగొండ సత్యనారాయణ జూకంటి రవి చింతకింది నాగరాజు కట్ట అమరేందర్ రెడ్డి శ్యామల శ్రీకాంత్ సిహెచ్ అనిల్ ఎలగందుల నాగరాజు గౌతమ్ ఋషి నీల అభిలాష్ జూకంటి స్వామి చొప్పరి శేఖర్ కిషోర్ దూడల నాగేష్ జన్నెమైపాల్ దూడల ఎలేందర్ దూడల క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు

**మోటకొండూర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



శ్రీరామ నవమి పురస్కరించు కొని సీతారాముల కళ్యాణ వేడు కలు హనుమాన్ దేవాల యం లో వేద పండితులు రామడుగు మణికంత శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారికి కొరటికంటి కీర్తన వెంకటరమణ, కొరటికంటి లాస్య వినోద్ కుమార్, శరణ్య విజయ్ కుమార్, కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు అంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ ప్రజలు భక్తులు సీతారాముల కల్యాణ వేడుకలను తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, ప్రతికంటం గౌతమ్ రాజ్, శ్రీకాంత్, సందీప్,మహేష్ హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా శ్రీ సీతారాముల కళ్యాణం

తిరుమలగిరి ఏప్రిల్ 6 ప్రభాతవార్త.

తుంగతుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల్లోని గ్రామాలలో కనుల పండగ గా సీతారామ చంద్ర స్వామి కళ్యాణ వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు ఎక్కువ జాము నుండే స్వామివారిని అలంకరించి వేద బ్రాహ్మల మధ్య వేదమంత్రాలతో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో పాటు మున్సిపాలిటీ కేంద్రంలో సీతారామ చంద్ర స్వామి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో కల్యాణ వేడుకలో పాల్గొన్న తిరుమలగిరి యాదవ సంఘం మరియు పట్టణపుర ప్రముఖులు పట్టణ ప్రజలు శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలో కూర్చుని.. సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు తిరుమలగిరి యాదవ సంఘం ఆధ్వర్యంలో వేదమంత్రాలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అబ్బాయి తరపు అమ్మాయి తరపు గా నిర్వహించి స్వామివారికి కళ్యాణం ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పురపాముకులు యాదవ సంఘం నాయకులు పోలీస్ శాఖ వారు వ్యాపారస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో. ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ ం



తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు భాస్కరా శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఫట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు తెచ్చిన బియ్యాన్ని తలంబ్రాలుగా పోశారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శరీరాల సుధాకర్ దంపతులు గుండా ఈశ్వరయ్య దంపతులు సామాన్యలు దంపతులు ఇమ్మడి వెంకటేశ్వర్లు దంపతులు గుండా భాస్కర్ దంపతులు దొడ్డ రమేష్ దంపతులు రాపాక సోమేశ్ దంపతులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా శ్రీరామ కళ్యాణం

నూతనకల్.. ఏప్రిల్ 06 ప్రభాత వార్త.

.రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది.స్వామివారి కల్యాణానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. స్వామివారి కల్యాణానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరయ్యారు.గ్రామ నాయకులతో కలిసి స్వామివారలకు పట్టు వస్త్రాలను సమర్పించారు.స్వామివారికి ఎదురుకోలు ఉత్సవం నిర్వహించిన అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంలో భాగంగా గరుడ ముద్దను ఎగరవేశారు.గరుడ ముద్దను అందుకొని ఎవరైతే దానిని సేవిస్తారో వారికి సంతాన ప్రాప్తి, అష్టైశ్వర్యాలు,అత్యంత శుభం కలుగుతుందని ఇక్కడి భక్తుల దృఢనమ్మకం.స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు మహా అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోడుగంటి రామచంద్రరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న,అనంతుల శ్రీను,కనకటి పల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మన్యం దశరథ, కనకటి నగేష్,గుణగంటి వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాస శంకర్,నాయకులు వేల్పుల వెంకటమల్లు,ఉదయ్,రఘు, కిరణ్,దరిపల్లి వెంకన్న,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్లో జరిగే బి ఆర్ఎస్ రజితోత్సవ సభను జయప్రదం చేయండి

తుంగతుర్తి ఏప్రిల్



6 ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్. రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండెగాని రాములు గౌడ్ లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తి అయినప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఎన్నికల ముందు అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించని చేతగాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని అన్నారు. గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచర్ల కుశలవరెడ్డి మాజీ ఎంపీటీసీ గుండ గాని దుర్గయ్య మాజీ ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్ గుండ గాని వీరయ్య పంజాల యాదగిరి పంజాల సోమయ్య గుండ గాని సూర్య ప్రకాష్ శ్రీహరి కట్ల చంద్రయ్య గోపగాని శ్రీనివాస్ లక్ష్మయ్య దేవదాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సంతోషిమాత దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఫట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలెంల కు చెందిన భక్తుడు గోటితో తీసిన బియ్యాన్ని తలంబ్రాలుగా పోశారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివాహం కాని వారికి శీఘ్రముగా కళ్యాణం జరుగుటకు కళ్యాణ కంకణాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ అన్నదానం నిర్వాహకులు దేవర శెట్టి సోమయ్య, బ్రాహ్మ0డ్ల పల్లి దేవి దత్తు ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, నూక ముత్యాలమ్మ, బ్రాహ్మ0డ్ల పల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, ముదిరెడ్డి ప్రభావతి, బచ్చు నీరజ, చిల్ప అశ్విని కుమార్, సోమశేఖర్,ఒరుగంటి కనక రత్నం, ఒరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

. తిరుమలగిరి ఏప్రిల్ 6 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆదివారము నాడు మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు మేక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ పతాక ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వై దీన్ దయాల్ మేడబోయిన యాదగిరి కొండ సోమయ్య వేల్పుల బంగారు స్వామి మూల వెంకట్ రెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు మూల వెంకన్న వేల్పుల శ్రీనివాస్ ఈదునూరి సుభాష్ రెడ్డి బోడ మల్లయ్య రూపాని వెంకన్న ధరావత్ సంతోష్ నాయక్ మూల భీమ్ రెడ్డి ఎల్ సోజు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం

తుంగతుర్తి ఏప్రిల్ 6 ప్రభాత వార్త



2029 లో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వంఏర్పడడం ఖాయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6.1980లో బిజెపి ఆవిర్భవించిందని అంచలంచెలుగా ఎదుగుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా బిజెపి అవతరించిందని అన్నారు. దేశమే ప్రథమ ప్రాధాన్యంగా స్థాపించిన పార్టీ బిజెపి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగినగుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్. ఉప్పుల లింగయ్య యాదవ్. అంబటి రమేష్ . పులి పంపుల సైదులు. ఇరుగు సురేష్. రఫీక్ .సాయి కృష్ణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

మద్దిరాల /ఏప్రిల్6:ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి దేవాలయం గ్రామాలలోని గోరంట్ల గ్రామంలో శ్రీరాములవారి దేవాలయం కుక్కడం గుమ్మడవెల్లి రెడ్డిగూడెం శ్రీ రామాలయం ఆలయాలలో శ్రీరామ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.శ్రీరామ కళ్యాణాన్ని ఆయా గ్రామాలలోని భక్తులు కనులారా వీక్షి ంచి పునీతులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,యువజన సంఘాల నాయకులు,భక్తప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో కడారి కల్పన ఆధ్వర్యంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్ మాట్లాడుతూ వాజ్‌పాయి, అద్వానీల నాయకత్వంలో 1980 ఏప్రిల్ 6న ప్రారంభమైన బిజెపి దినదినాభివృద్ధి చెందుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో వరుసగా మూడో సారి అధికారం చేపట్టి ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో దాసోజు భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, కడారి ఐలయ్య, బండారు మహేందర్‌రెడ్డి, బుడ్డ సురేష్, బాతరాజు సంజీవ, సత్తిరెడ్డి, ఇటకాల దామోదర్‌రెడ్డి, రాజేష్, మార్గం స్వామి తదితరులున్నారు. అదే విధంగా బిజెపి 45వ ఆవిర్భావం సందర్భంగా స్థానిక 30,31,34వ బూత్‌ల అధ్యక్షులు గోశిక ధనుంజయ్య, సంపత్, గోశిక బావనారుషిల ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో కడారి కల్పన, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు,



ముత్యాల భూపాల్‌రెడ్డి, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, ఊడుగు వెంకటేశం, తడక సురేఖ, గోశిక నీరజ, నోముల రఘునాథ్, గోశిక లత, గోశిక లక్ష్మమ్మ, కడారి ఐలయ్య, గోశిక భాస్కర్, కట్ట కృష్ణ, గోశిక ధనుంజయ్య, చింతకింది సంపత్, పోలోజు శ్రీనివాస్, బుడ్డ సురేష్, జెల్లా నారాయణ, గంజి మార్కండేయ, గోశిక నరహరి, గంజి శివ, గోశిక భానుచందర్, గోశిక బాలరత్నం తదితరులున్నారు.




## కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామన నవమి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై సీతారాములను ప్రతిష్టింపజేసి పట్టణ పురవీధుల గుండా కన్నుల పండగ్గ ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి తదితరులు పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విధ్యుత్ దీపాల కాంతుల మధ్య మహిళలు, కళాకారుల నృత్యాల మధ్య కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం నర్సింహా, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, పట్టణ ప్రముఖులు సామిడి రాఘవరెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచరకుంట్ల రాంరెడ్డి, మొగుదాల రమేష్‌గౌడ్, కానుగుల వెంకటయ్యలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు రెండు పూటల అన్నం పెట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

*చౌటుప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ఓ చారిత్రాత్మకమైనదని, పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అధిష్టాన నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నిబియ్యాను అందించిదని మునుగోదడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పంతంగి గ్రామంలో సన్నబియ్యం లబ్దిదారుడైన ఓ దళిత కుటుంబం ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. పేదలకు రెండు పూటల భోజనం పెట్టేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు సైతం సన్న వడ్లను పండించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బోనస్‌ను



సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, బోయ అంబేద్కర్ తదితరులున్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బూత్ నెం.98, లచ్చమ్మగూడెం, పుట్టపాక, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, అల్లందేవిచెర్వు గ్రామాల్లో బిజెపి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 1980లో ప్రారంభమైన బిజెపి దినదినాభివృద్ధి చెందుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో వరుసగా మూడో సారి అధికారం చేపట్టి ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. బిజెపి సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు, నాయకులు వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, సంపతి సుధాకర్‌రెడ్డి, ఉష్కాగుల గిరిబాబు, నందగిరి జగత్‌కుమార్, బండమీది కిరణ్, కుకుడాల మహేందర్‌రెడ్డి, సుర్వి వెంకటేశం, బూస శ్రీనివాస్, ఎలిజాల శ్రీను, నర్రి నర్సింహా, నెల్లికంటి శ్రీశైలం, చక్రి, గూడూరు మంజునాథ్‌రెడ్డి తదితరులున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనం పట్టివేత

*చౌటుప్పల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*


చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహానాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెట్రోలింగ్ వాహణంపై విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి.రాంబాబు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అశోక్ లీలాండ్, బడా దోస్తు వాహనంలో 10 పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్ మహ్మద్ హాజీ(47)ను విచారించగా కోదాడ మార్కెట్‌లో కొనగుఓలు చేసి హైద్రాబాద్‌లోని బహదూర్‌పూరాలోని కబేళాకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## కమనీయంగా కళ్యాణం ఒక్కటైనా శ్రీ సీతారాములు

*మునుగోడు ఏప్రిల్ 06 ప్రభాత*



ఎటు చూసినా భక్తజన సందోహం.. అంతా రామనామ స్మరణతో మారుమోగిన చీకటిమామిడి గ్రామం. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని చీకటిమామిడి గ్రామంలో స్వయంభు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభోగం గా జరిగింది. అత్యంత కమనీయంగా కళ్యాణం జరపగా.. ఒక్కటైన శ్రీ సీతారాములను చూడుటకు వేర్యాది సంఖ్యలో భక్తులు నలుమూలల హాజరై కన్నుల పండుగ గా తిలకించారు..శ్రీరాములవారి కళ్యాణం సీత సమేతంగా రాములవారిని ప్రత్యేక పల్లకిలో ఆలయ ద్వారం నుండి మేల తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకువచ్చి అత్యంత భక్తి శ్రద్ధలతో స్వయంభు సీతారాములవారి కళ్యాణ మహోత్సవం అభిజిత్ లగ్నం లో ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేదమంత్రాల నడుమ జిలకర బెల్లంను అద్దాగా భక్తులు ఒక్కసారిగా రామనామ జపం చేయగా ఆ ప్రాంతమంతా మారు మోగిపోయింది. సీతాదేవికి శ్రీరాముడు చేయించిన తాళిబొట్టు ను భక్తులందరికీ చూపించగా ముత్యాలు, పగడాలు, పచ్చల



హారంతో సీతారాములు వెలిగిపోయారు. కొలిచిన వారికి కొంగు బంగారం గా ప్రతీతిగా నిలిచిన సీతారాములవారికి బంగారు ఆభరణాలు భక్తులు సమర్పించగా వేద పండితుల మంత్రోచ్చరణంతో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్య ధారణ చేశారు. 12:45 నిమిషాలకు సీతారాముల కళ్యాణం ఘట్టం ముగిసింది. కళ్యాణాని చిలకించడానికి వచ్చిన భక్తులకు శ్రీరామ ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ చేసి ప్రజల ఆకలిని తీర్చారు. ఎండను సైతం లెక్కచేయకుండా వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చల్లని మంచినీరు, మజ్జిగ ప్రసాదలను ఫ్రెండ్స్ యూత్, శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వాచనం అందించారు. తదనంతరం గ్రామానికి చెందిన పగిళ్ల అయోధ్య లక్షల రూపాయలు ఖర్చు చేసి గోశాల నిర్మాణం ఏర్పాటు చేయగా అట్టి గోశాలను గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల ఇంద్ర రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, రామాలయ నిర్మాణ దాతలు, ఆలయ బృందం, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, మహిళా సంఘాల నాయకురాలు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువైద్య అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన బైకని ఐలయ్యకు చెందిన ఎద్దు గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మృతి చెందింది. గత మూడు రోజులుగా మండల పశువైద్య అధికారి వైద్య సేవలు అందింకపోవడంతోనే ఎద్దు మృతి చెందిందని బాదిత రైతులు ఆరోపించారు. మూగ జీవాలను పరిరక్షించాల్సిన అధికారులే అందుబాటులో లేకపోవడం ఏమిటని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి బాధ్యులైన పశువైద్య అధికారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.



## ఆకాశమంత పందిరిలో రాములోరి కళ్యాణం

*.బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:*

శ్రీరామనవమి వేడుకలను మండల వ్యాప్తంగా రాములోరి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, కొండమడుగు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, మహాదేవపురం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, గూడూరు ఉమామహేశ్వర ఆలయం తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, చలవ పందిరులను వేసి, ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాలను కనుల పండువగా నిర్వహించారు. గ్రామాల్లోని దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో స్వామివారి ఎదుర్కోళ్ళు నిర్వహించి రాములోరి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కొండమడుగు గ్రామంలోని సీతారామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం రుద్రాభిషేకాలు, ఆంజనేయ స్వామి, అభిషేకాలు నవగ్రహ పూజలు అనంతరం స్వామి వారి ఎదుర్కోళ్లను నిర్వహించారు. వేద పండితులు నేరెళ్లపల్లి ఆంజనేయ శర్మ, సురేష్ శర్మ లు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, బాషింగాలను గ్రామ మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు దంపతులు



అందజేశారు. కళ్యాణ మహోత్సవాల అనంతరం భక్తులకు రంగ పద్మ సుదర్శన్ గౌడ్ దంపతులచే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, గార్లపాటి కృష్ణమూర్తి, రంగ గోపాల్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, మంద శ్రీశైలం, కుతాడి యాదగిరి, ఉప్పల కృష్ణమాచారి, కడెం శ్రీకాంత్, అల్లాదుర్గం రాజశేఖర్, ఆదేపు ఆంజనేయులు, పెంటబోయిన నవీన్, వాకిటి అనిల్ రెడ్డి, కురిమిళ్ళ భానుచందర్, గొరిగే వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు

*రామన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఆదివారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో, ఎస్బిఐ పాత ఏటీఎం సెంటర్ వద్ద అలాగే మండలంలోని మునిపంపుల, దుబ్బాక, ఇంద్ర పాలనగరం గ్రామాల్లో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి, సింగిల్ విండో డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వర చారి పార్టీ పతాకాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యకర్తలకు నాయకులకు, అభిమానులకు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, సిద్ధం లింగయ్య, కోనూరు సుధాకర్, యాదాసు లక్ష్మణ్, కడారి వెంకటేష్, రాజన్న గారి రమేష్, దోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, నకిరేకంటి సుదర్శన్, మన్యం పద్మా రెడ్డి, గంజి రామ లక్ష్మయ్య, మిరియాల శ్యాంసుందర్, గొరిగే బీరప్ప, మోటి బీరప్ప, రుద్ర గణేష్, గుండాల అంజయ్య, కృష్ణమాచారి, బూడిద కిరణ్, హరిబాబు, కర్నాటి నరేష్, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

*.తుంగతుర్తి ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాములూరి కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ఉన్న శ్రీరామ. హనుమాన్ దేవాలయాలను సుందరంగా అలంకరించారు ఆలయం ముందు భారీ షా మీ యాలు వేసి భాజా భజంత్రీల మధ్య మామిడి తోరణాలు కట్టారు. ఉదయం నుండే భక్తులు తలంటు స్నానాలు ఆచరించి దేవాలయాల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు చేశారు. వీధుల్లో పామియానాల కింద సీతాదేవి రాములవారి కళ్యాణాన్ని కన్నుల పండుగ గా భక్తులు వైభవంగా నిర్వహించారు రామలక్ష్మణ. సీత హనుమంతుల విగ్రహాలను పలుచోట్ల బాజ బజంత్రీల మధ్య ఊరేగించారు. వేద పండితులు శాస్త్రోయుక్తంగా రాములవారితో సీతమ్మ వివాహం జరిపించారు. శ్రీరామ నామ జపం మారు మోగింది. పాలు పండ్లు బెల్లం పానకం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నూతన చైర్మన్ ఎ నగందుల సంజీవ పట్టాభి. సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి కాటూరి రామాచార్యులు ఆయా గ్రామాల ఆలయాల ప్రధాన పూజారులు ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## వైభవంగా సీతారాముల కళ్యాణం

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



శ్రీరామ నవమి సంధర్భంగా సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ లోని బ్రాహ్మణ కళ్యాణ మండపం యందు బ్రాహ్మణ సంఘం అద్యక్షులు చకిలం రాజేశ్వర రావు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ తంతును వేదపండితులు తేరాల కిషోర్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించినారు. భక్తుల జయజయధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కు జీలకర్రబెల్లం పెట్టి, అనంతరం తాళిబొట్టు కట్టించి, భక్తి శ్రద్ధలతో భక్తులచే తయారు చేసిన తలంబ్రాలు సీతారాముల కు పోసి కన్నుల పండువగా కళ్యాణం జరిపించినారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి బ్రాహ్మణ సంఘం అద్యక్షులు చకిలం రాజేశ్వర రావు రామ నామం గొప్పదనాన్ని వివరించి, అందరూ రామ నామాన్ని జపించి రక్షణ పొంది ధన్యులు కండి అని అన్నారు. అత్యధికంగా హాజరై, ఈ కళ్యాణాన్ని తిలకించిన భక్తులందరికీ బ్రాహ్మణ సేవా సమాజం ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు డా. ఆదుర్తి రామయ్య, బంధకవి కృష్ణ మోహన్, కట్టెకోల పూర్ణచందర్ రావు, టేకులపల్లి శ్రీనివాస రావు, తడకమళ్ళ లక్ష్మీ నర్సింహా రావు, డా. ఆదుర్తి రమేష్, చకిలం రజనీకాంత్, లక్ష్మీ నారాయణ, తుంగతుర్తి వెంకటేశ్వర రావు, వాసుదేవ రావు, ఎల్లాప్రగడ కోటేశ్వర రావు, శ్రీరేఖ, కట్టెకోల పద్మ, చకిలం కవిత, ప్రమోదిని, శ్రీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*

:భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరామ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ జనసంగ్ నుండి భారతీయ జనతా పార్టీ గా ఆవిర్భవించి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నాడు 2 సీట్లతో ప్రారంభమై నేడు సొంతంగా వివిధ రాష్ట్రాలతో పాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని మూడవసారి ఏర్పాటు చేసి ఒకే దేశం ఒకే చట్టం ఉండాలని కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్ రద్దు, సుప్రీం కోర్టులో అయోధ్య కేసు గెలిచి భవ్య రామ మందిరం నిర్మాణం చేయడం, కరోనా సమయంలో భారతీయులకే కాకుండా ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడం దేశ ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా ఒకే చోట 60 కోట్ల మంది ప్రజలు పాల్గొన్న ప్రయాగరాజ్ మహాకుంభమేళను ప్రపంచం ఆశ్చర్య పోయేలా నిర్వహించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు పూర్తిచేసి ప్రజల శ్రేయస్సు కోసం భారతీయ జనతా పార్టీ మరో మారు అధికారంలోకి రావడం కార్యకర్తల వల్లే సాధ్యం అవుతుందని తెలిపారు. , ఊటుకూరు పాండు, దొంత సుమిత్ర, చందా ఇందిరా ఈశ్వర్ గుప్తాలను సన్మానించారుమునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ, ఆవిర్భావ దినోత్సవ జిల్లా కన్వీనర్ సుర్వి శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, ఆకవరం వైజయంతి, పంచద్దుల బలరాం, జిల్లా కో ఆప్షన్ మెంబర్ కోళ్ల బిక్షపతి, పట్నం కపిల్, ఎండి మహమూద్, ఉడుత భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, కానుకుంట్ల రమేష్, కట్కమోజు ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*.నూతనకల్.. ఏప్రిల్ 06 ప్రభాతవార్త.*

.మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బండాది సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 7116 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కారింగుల రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మద్ది శ్రావణ్ గౌడ్, సంఘ సభ్యులు పరికెపల్లి సునీల్, గునిగంటి మనోహర్ మద్ది, సందీప్, మన్నెం శ్రీకాంత్, రాము, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



*మోతె...ఏప్రిల్ 6 ప్రభాతవార్త..*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో పలు గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. రామాలయాలలో సీతారాముల కళ్యాణం వద్ద భక్తులు ఆసీనులు కాగా పూజారుల వేద మంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పూజారులు ,తదితరులు ,పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

*రామన్నపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త*




మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు తాము పొందిన అనుభవాలు, తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యను ముగించుకుని ఉన్నత విద్యకు వెళ్తున్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల గౌరవాన్ని, పేరు ప్రతిష్టలు నిలబెట్టే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రిన్సిపాల్ బి. యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా, ఉన్నతమైన కోర్సులు చదివి, పటిష్టమైన భవిష్యత్తును రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యా బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం పలు రకాల నృత్య ప్రదర్శనలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ రషీద్, మురళి, అకాడమిక్ ఆర్గనైజర్ ఐతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నరేష్, సత్తయ్య, ప్రవీణ్, జానకి, పూనమ్, ఉమారాణి, మహాలక్ష్మి ఇ., వినోద, మానస, పారియా, విజయలక్ష్మి ఇ., కరుణ, మమత, సంధ్య, చైతన్య, శ్రావణి, శైలజ, లావణ్య, రేణుక, శ్వేతా, మాధవి, రాజేశ్వరి, సుమలత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాల ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ

*మోత్కూర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా జరుగాల్సిన (గ్రూప్) ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ చేయనున్నామని సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సి హెచ్ సత్యం గౌడ్ తెలిపారు. ఆదివారం మోత్కూర్లో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు సోమవారం నుండి డిగ్రీ సెకండ్, థర్డ్, ఫోర్త్, సెమి ప్రాక్టికల్స్ జరగవలసి ఉన్నందున కళాశాలలకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, మరియు విద్యార్థుల స్కాలర్షిప్పు, గత మూడు సంవత్సరాలుగా రాని ఎడల యాజమాన్యాలు, మరియు విద్యార్థులు, తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం యాజమాన్యాలు అప్పుల ఊబిలో పేరు కూరుకుపోయి వడ్డీలు కట్టలేని పరిస్థితిలో ఉన్నందున, వి ది లేని ప్రాక్టికల్స్ బహిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 11 నుండి జరగాల్సిన థీరి పరీక్షలు కూడా బహిష్కరిస్తామని అనిచ్చరించారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్పు ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## కమనీయం వేణుగోపాల స్వామి కళ్యాణం

బీబీనగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణమహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ టం టం లక్ష్మయ్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను అలంకరించి వేద పండితులు నేరెళ్లపల్లి ఆంజనేయ శర్మ, మాధవాచార్యులచే వేద మంత్రోచ్చరణలతో బీబీనగర్ పట్టణం ఆధ్యాత్మిక నగరిని తలపించింది. కళ్యాణ మహోత్సవాన్ని చూస్తూ భక్తజన సందోహం పులకరించిపోయింది.



కళ్యాణ మహోత్సవం అనంతరం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పీవీ. శ్యాంసుందర్ రావు చే ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ఎన్. రమేష్ ప్రారంభించారు. అనంతరం సాయంత్రం మొక్కుబడి సేవలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు, సనాది నవీన్, సోమ గోపాల్, ముత్యాలు, టం టం జహంగీర్, బెండ ప్రవీణ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసుల రఘునందన్ గౌడ్, పొట్ట నవీన్, టం టం రఘు, నారగోని మహేష్ గౌడ్, దేవరుప్పల శ్రీధర్, దేవరుప్పల పృథ్వీరాజ్, పెంచికల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ కె నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా పరిధిలో ఏప్రిల్ 6 వతేది నుండి నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని జిల్లా ఎస్పి నరసింహ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఊరేగింపులను నిర్వహించడం నిషేధి.ంచబడ్డాయి. అలాగే ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, అలాగే వృద్దులు, రోగులతో పాటు, విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకోవడంతో పాటు , శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా డీజే సౌండ్‌లను వినియోగించడంపై నిషేధాన్ని కొనసాగించడం జరుగుతుందని. ఎవరైన తప్పని సరిగా మైక్‌లను ఏర్పాటు చేయాలనుకునేవారు తప్పని సరిగా సంబంధిత పోలీసు అధికారుల నుండి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని అన్నారు, హస్పటల్స్, విద్యాలయాలకు వంద మీటర్ల పరిధిలో మైకులను ఏర్పాటు చేయరాదని, ఈ నిషేధ ఉత్తర్వులు ఏప్రిల్ 6 నుండి మే 5 వరకు వరకు అమలులో వుంటుందని, ఏవరైన ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి తెలియజేసారు.

# వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవములు

మేళ్లచెరువు ఏప్రిల్ 6 ప్రభాతవార్త





మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల సీతారామాలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, నాయుళ్ల బజార్ రామాలయంలో, దళితవాడ రామాలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయం లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. పుణ్యాహవచనం, గణపతి ఆరాధన, విశ్వక్సేన ఆరాధన, కంకణధారణ, సీతారాములవారిని అనేక రకాల పుష్పమాలలతో అలంకరణ, పట్టు వస్త్రాసమర్పణ, యజ్ఞోపవేతధారణం, కన్యాదానం, మధుపర్కప్రాశన, మహా సంకల్పపఠనం, అభిజిత్ లగ్నంలో జీలకర బెల్లంధారణ, మాంగల్య ధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గ్రామ పురవీధుల్లో ఊరేగింపులు, మేళతాళములతో మంగళ వాయిద్యాలతో, భజన కోలాటవలతో, రామనామ స్మరణతో కన్నుల పండువగా సాగాయి. శ్రీనగర్ కాలనీలో మునగాల రామమోహన్‌రావు అరుణ,కాచవరపు బాబూరావు నిర్మల,నందనముడి శ్రీ నివాసరావు అనూరాధ కలా ్యణ పీటలపై ఆశీనులయ్యారు. ప్రియానగర్‌లో ఆవుల సీతారాంరెడ్డి ఉమ,చెరుకువాడ వెంకటేశ్వరరావు పద్మ పీటలపై ఆశీనులయ్యారుస్థానిక సీతారామాలయంలో తవ్వ అనిల్‌కుమార్ దంపతులు, నాగెళ్ల సత్యనారాయణరెడ్డి దంపతులు పీటలపై ఆశీనులయ్యారు. వేద పండితులు కొంకిపాక రాధా కృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,యాతవాకిళ్ళ భానుకిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమా చార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారే పల్లిపవన్ కువరాచార్యులు,బొర్రా రాజగోపాలాచార్యులు వేద మంత్రములతో కల్యాణ క్రతువు కార్యక్రమాలను నిర్వహించారు. వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపల మాదరం, వెల్లటూరు, హేమ్లతండా, కప్పలకుంటతండా, జగ్గుతండా, దుబ్బతండా, మంగలికుంటతండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజ పురం తండా, రామాంజనేయతండా గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గుజ్జుల కొండారెడ్డి,నాగెళ్ల శంభిరెడ్డి,శెట్టి రాజకుమార్,పెండ్లి లచ్చయ్య,నక్క కొండారెడ్డి,కొట్టె పద్మ సైదేశ్వరరావు,గాయం త్రివేణి గోపిరెడ్డి,వాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డితోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### ..మిర్యాల కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మునుగోడుఏప్రిల్ 06 ప్రభాతవార్త,

నవమిని పురస్కరించుకుని మునుగోడు మండల కేంద్రంలోని



ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిర్యాల ముత్తయ్య కుటుంబం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో సీతారాములను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి అభిజిత్ లగ్నంలో సుముహూర్త సమయంలో వేద పండితుల మంత్రోచ్చారణలతో సీతారాముల కళ్యాణం జరిపించారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి తిలకించడానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయానికి సాంప్రదాయ వస్త్రధారణతో గ్రామస్తులు వచ్చి పూజలు చేశారు. సీతారాముల ఆశీస్సులతోపాటు ఆంజనేయస్వామి ఆశీర్వాదాలను భక్తులు తీసుకున్నారు. తదనంతరం సీతారాముల కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చల్లని మంచినీటి తోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇంతటి ఘనంగా సీతరాముల కళ్యాణ ఘట్టం జరిపించిన మిర్యాల కుటుంబ సభ్యులు భక్త జనుల నుండి మన్ననలను పొందారు.

## జగదభిరాముడి కల్యాణం.. జగమంతా ఆనందం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త

:శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని జగదానందకారుడు, జగదభిరాముడు... కళ్యాణ మహోత్సవాన్ని చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం అత్యంత వైభవోపేతంగా కనుల పండువగా సాగింది. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షి ంచి భక్తజనం పులకించారు. వసంత ఋతువు విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నం అభిజిత్ ముహూర్తంలో సీతారాముల కళ్యాణం క్రతువును వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల జయజయ ధ్వానాలు... శ్రీరామ నామస్మరణ మధ్య దశరథ మహారాజు కుమారుడు రఘువంశ తిలకుడు, నీలమేఘశ్యామునైన శ్రీరామచంద్రుడు, జనకమహారాజు కుమార్తె సీతాదేవి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి, ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కళ్యాణ వేదిక వద్దకు తీసుకురాగా అధికారులు, ఉత్సవ కమిటీ స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ ఘట్టాన్ని కనులపండువగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవ విశేషాలను వేద పండితులు భక్తులకు వివరించారు. పల్లెల్లో రాములోరి పెళ్లి సందడి నెలకొంది. జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ వంటి పలు కళ్యాణ ఘట్టాలను కనులారా వీక్షి ంచిన భక్తజనం తన్మయత్వం చెందారు. ఆయా దేవాలయాలు, పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయాలన్నీ పెళ్లిసందడిని సంతరించుకున్నాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పలువురు భక్తులు రాములోరిని దర్శించుకొని ఒడి బియ్యం పోసి, పట్టువస్త్రాలు సమర్పించి, కన్యాదానం చేసి కట్నకానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు, బెల్లం పానకం వితరణ చేశారు. ఆయా గ్రామాల్లో సీతారాముల కల్యాణం అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నసమారాధన చేశారు. వీటిని భక్తులు సంతోషంగా స్వీకరించారు. భజన భక్త బృందంచే సాంస్కృతిక, భజన, మహిళలు కోలాట నృత్యాల కార్యక్రమాలు చేపట్టారు. సాయ ంత్రం గ్రామాల్లోని ప్రధానవీ ధుల్లో ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహించారు.



# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న. ఎమ్మెల్యే

**ఆలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

ఆలేరు నగర పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణమూర్తులకు అభిషేకాలు నిర్వహించి అనంతరం ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కలు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ



మహోత్సవానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి డైరెక్టర్ కుండె సంపత్, మాజి కౌన్సిలర్ రాయపూరం నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, పూజారి కుళ్ళ సిద్దులు, అంగడి ఆంజనేయులు, కమ్మంపల్లి శ్రీరాములు, పల్లె మహేష్, వస్పరి స్వామి, బాలయ్య, కుళ్ళ వెంకటేష్, సిద్దులు, జెట్టా బాలస్వామి, జంపాల శ్రీనివాస్, కుళ్ళ రాంనర్సయ్య, వట్టిపల్లి లక్షణ్, కుళ్ళ నర్సింహులు, బెజటి బాలయ్య, శ్రీశైలం, గజరాజు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**తుర్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాత వార్త**



తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కొండ లక్ష్మీ ృనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి ఏడుముల ఆంజనేయులు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రైవేటు పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దుఆలేరు, ఏప్రిల్ 6 ప్రభాత వా ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం లు అన్నారు ఆదివారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాలెంటెన్స్ జాతీయ సేవ పథకం ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని,. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మంచి సత్ప్రవర్తన తోటి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ రవీందర్, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముత్యాలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు



**ఆలేరు, ఏప్రిల్ 6 ప్రభాత వా ర్త**

ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం లు అన్నారు ఆదివారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాలెంటెన్స్ జాతీయ సేవ పథకం ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని,. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని మంచి సత్ప్రవర్తన తోటి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ రవీందర్, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముత్యాలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో రక్తదాన శిబిరం



**గరిడేపల్లి,ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

:యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని విఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చనగాని పురుషోత్తం గౌడ్, అడ్వకేట్ మహేష్ గౌడ్ లు అన్నారు.మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో రక్ష బ్లడ్ బ్యాంక్ నల్లగొండ వారి సహకారంతో,చనగాని వెంకట నరసయ్య,(వి.ఎన్.ఆర్) ట్రస్ట్ వాలంటీర్ల చేతుల మీదుగా ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ రక్తదాన శిబిరానికి వచ్చి రక్తం అందించిన 60 మంది యువకులకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.వి.ఎన్.ఆర్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పలు సేవా కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ ను వారు అభినందించారు.కార్యక్రమంలో గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్,నాయకులు కొప్పు లక్ష్మీ ృనారాయణ గౌడ్,చింతకాయల సైదులు యాదవ్,ముత్తినేని సోమయ్య,గుండు అంజయ్య,ట్రస్ట్ సభ్యులు గుండు రమేష్ గౌడ్,అమర గాని మణిదీప్ గౌడ్,పోలంపల్లి వేణు గౌడ్,యశ్వంత్,ప్రవీణ్,అనిల్,శ్రీనివాస్,విజయ్,మహేష్,రమేష్,తో పాటు రక్తదానం చేసిన పలువురు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్న ముఠా హమాలీ కార్మికులకు సన్మానం

**నేరేడుచర్ల ఏప్రిల్ 6...**

నేరేడుచర్లలో పద్మా ఫర్టిలైజర్ స్థాపించి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీ కోదండ రామాలయంలో చిన్న ముఠా హమాలీ కార్మికులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పద్మ ఫర్టిలైజర్ మాజీ మేనేజింగ్ పార్ట్నర్, ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ ప్రస్తుతం నేరేడుచర్లలో లేకున్నప్పటికీ స్థానిక ప్రజల అవసరాలను గమనించి మున్సిపాలిటీకి వైకుంఠ రథం, నేరేడుచర్ల గరిడేపల్లి పాలకీడు మండలాలో పలు గ్రామాలకు ఫ్రీజర్ల బహుకరణ, మున్సిపాలిటీ లో ని సిబ్బందిని, ఆశా వర్కర్లను, ప్రస్తుతం చిన్న ముఠా కార్మికులు చేసిన సేవలను గుర్తించి సన్మానించి వస్త్రాలు బహుకరించడం అభినందనీయమన్నారు, అంతేకాకుండా లయన్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, విద్య వైద్య రంగాలలో విరాళాలు అందజేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న రావులపల్లి ప్రసాద్ సేవలు అమోఘమని కొనియాడారు, మొదట పద్మ ఫెర్టిలైజర్ మేనేజింగ్ పార్ట్నర్ ఇంజం బాలయ్య మృతి పట్ల రెండు నిమిషాలు మోనం పాటించారు, తాము ముఠా కార్మికుల అయినప్పటికీ 40 సంవత్సరాల తమ సేవలను అనుబంధాన్ని గుర్తించి సన్మానించడం పట్ల ముఠా కార్మికులు ఆనంద వ్యక్తం చేశారు, నేరేడుచర్లకు మరొక ఫ్రీజర్ విరాళంగా అందజేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ కోరగా ప్రసాద్ అంగీకరించారు,ఈ సమావేశానికి మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారామరెడ్డి, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రముఖ న్యాయవాదులు సుంకర కాంత్ కుమార్, సుంకర ప్రదీప్తి, లక్ష్మీ ృదేవి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ లుయడవల్లి సూర్యనారాయణ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి,చిత్రం విశ్వనాథం, వల్లూరి శ్రీనివాసరావు, మాల్యాద్రి, వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సుబ్బారావు, నిమ్మగడ్డఅన్నపూర్ణ, నాగమణి, తిరుపతమ్మ, కుంకు శ్రీనివాసరావు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, కాలం సైదులు, తదితరులు పాల్గొన్నారు

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**గరిడేపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**



గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో తాళ్లవాగు వద్ద ఆదివారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు గరిడేపల్లి ఏ ఎస్ ఐ రాములు తెలిపారు. అబ్బిరెడ్డిగూడెం సమీపంలో ఉన్న తాళవాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పట్టుకునేందుకు పోలీసులు వెళ్ళగా ట్రాక్టర్ ను అక్కడ వదిలేసి డ్రైవర్ పరారైనట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దంపతులు



**తుర్కపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దంపతులు బీర్ల ఐలయ్య అనిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు, పడాల వనిత శ్రీనివాస్ సోమొల్ల వెంకటేష్, పెండెం శ్రీనివాస్ ,కళాసికం అమరేందర్, డాక్టర్ చెన్న కిష్టయ్య, ఆకుల దేవయ్య, భూక్య సంతోష్ నాయక్, నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# కనుల పండుగగా సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు



**మోటకొండూర్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త**

శ్రీరామనవమి వేడుకలు మండల పరిధిలోని రాయికుంట పల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి. అందంగా అలంకరించిన దేవాలయంలో, చలువ పందిళ్లు వేసి, సీతారాముల కల్యాణ ఉత్సవాలను నిర్వహించారు. వేద పండితుల మణికంఠ శర్మచే మంత్రోచ్చారణాల మధ్య, రాములవారు, సీతమ్మ మెడలో మాంగల్య ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మండలంలోని బెండలపాడు గ్రామంలోని చౌకధరల దుకాణంలో శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచనలతో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోడుసు వీరయ్య శనివారం ప్రాంభించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు లొడంగి శ్రీను, కందాల వెంకటరెడ్డి, బూడిదపాటి సైదిరెడ్డి , తీగల అంజిరెడ్డి ,తీగల మల్లారెడ్డి, డీలర్ ఎడమ వెంకటరెడ్డి మరియు గ్రామ పెద్దలు మహిళలు సంతోషంగా పాల్గొన్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

నార్కెట్‌పల్లి పట్టణంలోని 4వవార్డ్ లో గల రాములవారి గుడి వద్ద



శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్, మాదాసు నరేష్, యనమల కిరణ్, చింతపల్లి బయన్న, పెరుమాళ్ళ రవి, దాసరి యాదయ్య, దాసరి నరేందర్, కట్ట కిరణ్, బాజ హేమంత్, కాలనీవాసులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్తఏప్రిల్ 6

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం నార్కట్ పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ దిమ్మెపై బిజెపి జెండా ఆవిష్కరించడం ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికుల చేత జెండా ఆవిష్కరణ జరిపించి భారతీయ జనతా పార్టీ అంత్యోదయ ప్రతి అభివృధి కార్యక్రమం చిట్టచివరి పేదలకు అందే విధంగా కృషి చేయడమే పార్టీ ముఖ్య ఉద్దేశమని దానిలో భాగంగానే పార్టీలో పేద ధనిక అనే భేదాభిప్రాయం ఉండదు అని చాటి చెప్పడం కోసం కార్మికుల చేత జెండా ఆవిష్కరణ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి ఈటెల మల్లికార్జున్, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, మాజీ రాష్ట్ర యువ మోర్చా కార్యదర్శి పజ్జురి వెంకటరెడ్డి ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ ,యువ మోర్చా మాజీ నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్ ,జిల్లా నాయకులు మేడబోయిన శ్రీనివాస్ ,వడ్డేగోని రామలింగం ,మండల నాయకులు నల్లగొండ నాగరాజు, వనం శంకర్ ,సత్తయ్య ,పుల్ల రాజేందర్ రెడ్డి ,రూపం సత్తయ్య ,పనస ఉపేందర్, యాట చందు, ఏర్పుల పరమేష్ ,కల్లూరి కార్తీక్, పాలకూరి రమేష్ ,పానుగుల శివ ,పుల్లెముల సాయి ,పసునూరి సంతోష్, పంగా గణేష్, కన్నెబోయిన గణేష్, పన్నాల వేణుగోపాల్ రెడ్డి , బావుండ్లపల్లి ఉపేందర్, పుల్ల సందీప్ రెడ్డి ,పొలగోని నాగరాజు ,భాస్కర్ ,శివ తదితరులు పాల్గొన్నారు.



## కవుల రచనలు సమాజాన్ని చైతన్య పరచాలి

### చెరువుగట్టులో ఘనంగా జరిగిన కవి సమ్మేళనం

### కీర్తి పురస్కార కవి ఎన్వి రఘువీర్ ప్రతాప్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

కవులు తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార కవి ఎన్వి రఘువీర్ ప్రతాప్ అన్నారు. నార్కెట్పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ సోమేశ్వర శివజ్ఞాన ట్రస్ట్ పీఠం అధ్యయనంలో జరిగిన కవి సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కవులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు సభ అధ్యక్షులుగా రామన్నపేట డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, సాహితీవేత్త కవి డాక్టర్ తండు కృష్ణకౌండిన్య వ్యవహరించారు. ట్రస్టు అధ్యక్షులు శ్రీమతి పోతులపాటి అరుణ, రామలింగేశ్వర శర్మ సమ్మేళనంలో పాల్గొన్న కవులకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కవి సమ్మేళనంలో ఉభయ రాష్ట్రాల నుండి సుమారు 67 మంది కవులు కవితా గానం చేశారు. సిలువేరు సాహితీ సంస్థ, తేజస్విని సాహితీ సంస్థల అధ్యక్షులు సిలువేరు లింగ మూర్తి, పెందోట సోముల పర్యవేక్షణలో జరిగింది. ఈ కవి సమ్మేళనంలో విశిష్ట అతిథిగా, ప్రముఖ సినీ పాటల రచయిత బండారు దానయ్య, కవులుపున్న అంజయ్య, పెరుమాళ్ళ ఆనంద్, భానుశ్రీ కొత్వాల్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ ఝాన్సీ గౌరవ అతిథులుగా ట్రస్ట్ ఉపాధ్యక్షులు రాజేందర్ శర్మ, ధర్మాధికారి జయారపు రామకృష్ణ కోశాధికారి హరికృష్ణ శర్మ, తదితరులు ఉన్నారు.

## కవులకు ఘన సన్మానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠం ట్రస్ట్", చెరువుగట్టు అధ్యక్షులు శ్రీమతి పోతులపాటి అరుణ రామలింగేశ్వర శర్మ గార్ల ఆధ్వర్యంలో



"శ్రీరామనవమి" పండుగ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళణంలో ఉభయ రాష్ట్రాలకు చెందిన తెలుగు కవులు పాల్గొని తమ తమ కవితలను వినిపించి ఆహుతులకుఉ సాహిత్య రసాస్వాదన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా నార్కట్పల్లికి చెందిన కవులు రాధారపు బిక్షపతి, బొల్లా వెంకట్ నారాయణలు పాల్గొని తమ కవితలు చదివి వినిపించి ఆహుతులను అలరించారు. వారికి ట్రస్ట్ నిర్వాహకులు ఘనంగా సన్మాన సత్కారాలు చేసి ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా అంగ రంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణం అభయాంజనేయ



స్వామి ఆవరణలో అర్చకులు అక్కినపల్లి భీష్మాచారి ఆలయ చైర్మన్ నర్రా వెంకట నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నాంపల్లి జనార్ధన్, భద్రాచలం, మాజీ ఎంపిటిసి గాలి నరసింహ ,చిట్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య ,గుత్తా కృష్ణారెడ్డి, బెల్లి గణేషు, గోసుల నాగేష్ ,యాట సైదులు, అల్లె పరమేష్ ,అల్లె కోటేశ ,దండిగ శంకర్, మచ్చ కృష్ణయ్య, దేశగాని గోపాలస్వామి, కామసాని పిచ్చిరెడ్డి, సంద లింగయ్య ,భక్తులు మహిళలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వేణుగోపాలుని ఆలయంలో రామనవమి వేడుకలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

మండలంలోని ప్రసిద్ధ శ్రీ హరి క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం గోపలాయపల్లిలో శనివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్వామి వారి దివ్యకళ్యాణోత్సవన్ని అంగరంగ వైభవంగా శ్రాస్తోక్తంగా నిర్వహించారు. సీతారామ చంద్రస్వామి వార్ల కళ్యాణ



మహోత్సవములో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కోమటిరెడ్డి సూర్యపవన్ రెడ్డి కవిత ద్రితి, నరేంద్రారెడ్డి శాంతమ్మ, వెంకటేశ్వర్లు అనురాధ, యాదయ్య సైదమ్మ, యాదగిరి నాగమణి, దేశగాని కృష్ణయ్య లింగమ్మ పాల్గొన్నారు.

### భక్తులకు ఉచిత ఆటో సౌకర్యం

శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దివ్య కేత్రంలో ప్రతి నెల నిర్వహించే సుదర్శన హోమము మరియు మాస కల్యాణము జరుగు రోజులలో భక్తుల సౌకర్యార్థం కళ్యాణం మరియు హోమము క్రతువుల అనంతరం గుట్టపై నుండి రోడ్డు వద్ద గల ఆర్చి(గుట్ట కింద) వరకు ఆటో ద్వారా వారిని చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు తెలిపారు.

## భక్తులకు అన్నప్రసాద వితరణ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామములో ప్రజలు కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తుప పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పూజిది కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం జిల్లా నాయకుడు రేగట్టె నవీన్ రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వారాల రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న రేగట్టె

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలోని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో కళ్యాణోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, చెరువుగట్టు గ్రామ మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణతో కలిసి పలు గ్రామాలలో నిర్వహించిన వేడుకలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు పొందారు. చెర్వుగట్టు గ్రామంలోని నరసింహస్వామి గుడిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంలో, నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవంలో , చెరువుగట్టులోని శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం మరియు కవి సమ్మేళణంలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామస్తులతో కలిసి ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు గ్రామీణ సమాజంలో భక్తి, ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. భక్తులు పెద్దఎత్తున పాల్గొనడం ఆనందకరమైన విషయం. యువత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆసక్తి చూపించాలి" అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మం, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :!!





సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ (62 ) ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. యర్ర శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం పట్టణంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఎస్.ఎఫ్.ఐ. వైపు ఆకర్షితుడై విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు. గత 37 సం.లుగా కార్మికోద్యమంలో పనిచేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980 సం.లో సిపిఎం పార్టీలో చేరి 1991 నుండి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా పనిచేస్తున్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో ఉన్నారు.

### పార్టీలో బాధ్యతలు :

శ్రీకాంత్ 1982!!84 వరకు ఎస్.ఎఫ్.ఐ.లో, 1991 నుండి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా, 1995లో సి.ఐ.టి.యు. ఖమ్మం పట్టణ కార్యదర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగా మొదటిసారిగా తీసుకున్నారు. తిరిగి 2021, 2025 సం.లలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైనారు.ఉద్యమ నేపథ్యం : 14 సం.ల వయసులోనే ఉద్యమంలోకి రావడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేయటంవల్ల పి.ఎఫ్.లు, ఇతర సౌకర్యాలు సాధించటం జరిగింది. 2000 సం.లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం గ్రైన్‌మార్కెట్‌లో కార్మికులను ఏకంచేయడంతోపాటు, వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించారు. పట్టణ ఇళ్ళ స్థలాల సమస్యపై 10 సం.లపాటు జరిగిన సుదీర్ఘపోరాటానికి నాయకత్వం

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

.ముదిగొండ ప్రభాతవార్త.

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముదిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు

## బిజెపి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి



చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త:

ప్రతి బిజెపి కార్యకర్త సమన్వయంతో పని చేసి గ్రామగ్రామాన బిజెపి జెండా ఎగరేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గార్లపాటి జితేంద్రకుమార్ అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం నాయకులకు దిశానిర్దేశం చేశారు.ప్రధాని పెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు పేద ముస్లింలకు వరం అన్నారు.కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చెనమోని రాములు,దావా శ్రీనివాస్,శివర్ల రమేష్,కుకుడపు రామకృష్ణ,గాదరి జంగయ్య,వెన్నం శేఖర్,మామిడి పరశురామ్, వెంకటరమణ, కుంభం శ్రీనివాస్‌రెడ్డి,మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్,వనం శేషు,గజ్జె అభినవ్,పాలకుర్ల రాజు,కుందేళ్ల చెన్నయ్య,నేతాళ్ల ఆంజనేయులు,ఈశ్వర్, శ్రీకాంత్,నరసింహ,సిద్ధు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణా తరగతులు..

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 6

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో బిఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఇందులో భాగంగా జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్ మాట్లాడుతూ త్వరలో జరుపుకునే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి మరియు పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి వివరించారు.రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విధివిధానాలు రూపొందించి అమలు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలుకు రాజ్యాధికారం సాధించడమె లక్ష్యంగా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలి అని కోరారు.బిఎస్పి జిల్లా ఇంచార్జ్‌లు కత్తుల కాన్సీరాం,కోడి భీమ్ ప్రసాద్‌లు పార్టీ బలోపేతంకు విధివిధానాలు రూపొందించి క్యాడర్లో ఉత్తేజం నింపారు.అనంతరం యల్లారెడ్డిగూడెంలో వివిధ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సర్వీస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్,జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు,జిల్లా ఇంచార్జీలు కోడి భీమ్ ప్రసాద్,కత్తుల కాన్సిరాం,జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్,నియోజకవర్గ అధ్యక్షులు గూని రాజు,మండల కోశాధికారి పాలే మహేష్,గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ కుమార్,సోషల్ మీడియా ఇన్చార్జ్ భూపాల్,దండు ఎల్లయ్య,ఇంద్రకంటి లింగస్వామి,మేడి అశోక్,నారపాక రాజు,దండు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం .. ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్త'జనం

బోనకల్, ప్రభాతవార్త

:మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగాశ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్‌కాంతులతో ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేసి సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది.



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



మునుగోడు,6ఏప్రిల్,ప్రభాతవార్త:

శ్రీరామ నవమిని పురస్కరించుకొని మునుగోడు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిర్యాల ముత్తయ్య కుటుంబం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సీతారాములను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి అభిజిత్ లగ్నంలో సుమూహర్త సమయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో సీతారాముల కళ్యాణం జరిపించారు.కళ్యాణాన్ని తిలకించడానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉదయంనుండి ఆలయానికి సాంప్రదాయ వస్త్రధారణతో గ్రామస్తులు వచ్చి పూజలు చేశారు.సీతారాముల ఆశిస్సులతో పాటు ఆంజనేయస్వామి ఆశీర్వాదాలకు భక్తులు తీసుకున్నారు.తదనంతరం సీతారాముల కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులక ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చల్లని మంచినీటితోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇంతటి ఘనంగా సీతారాముల కళ్యాణఘట్టం జరిపించిన మిర్యాల కుటంబ సభ్యులు భక్త జనులనుండి మన్ననలు పొందారు.

## శ్రీరామచంద్రుడి దయ ప్రజలందరిపై ఉండాలి



చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త:

శ్రీరామచంద్రుడి కృపా కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ఆకాంక్షించారున.ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రవీంద్రకుమార్ రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం చూసి తరించినవారి జన్మ సార్ధకమవుతుందన్నారు. వారి జీవితం ఆదర్శప్రాయమని నీతి,నిజాయితి,సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.శ్రీరామచంద్రుని జన్మదినమైన చైత్రశుద్ధ నవమి హిందువులకు అత్యంత విశేషమైన పండుగని, ప్రతి ఇంట్లో ఈ వేడుకను జరుపుకుంటారన్నారు.శ్రీరాముని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరి శ్రీనివాస్,బదేపల్లి నిరంజన్‌గౌడ్,నరసింహ, పోచయ్య,నరేష్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో పేదలకు సన్నబియ్యం



చింతపల్లి,6ఏప్రిల్,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాలమేరకు ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని నెల్వాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షుడు అంగిరేకుల నాగభూషణం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు ఒక వరం అని,ముఖ్యమంత్రవి రేవంత్‌రెడ్డి చొరవతో ఈ పథకం అమలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడారి మల్లయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గజ్జల వెంకట్‌రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బండ్ల నాగయ్య,మహేష్,మాడెం చిన్న జంగయ్య,తుల రాజు,మేకల నాగేష్, నల్లగాసు వెంకయ్య,నక్క లక్ష్మయ్య,గొడ్డటి మధు,తుల రామకృష్ణ, గార్లపాటి కృష్ణయ్య,గార్లపాటి పెద్దిరాములు,శెట్టిపల్లి రాములు,గ్రామ మాజీ వార్డు సభ్యులు,గ్రామ సభ్యులు,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.